## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:237 | బుధవారం మార్చి 25, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

### 27న కళ్యాణం, 28న పట్టాభిషేక మహోత్సవాలు



భద్రగిరిలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం నిమగ్నమయ్యింది. ఉత్సవాలనువిజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం కూడా ఆదేశించింది. గవర్నర్, సిఎంలకు కూడా ఇప్పటికే ఆహ్వానాలు అందచేశారు. 27న జరిగే సీతారాముల కల్యాణం, 28న జరిగే మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పూర్తిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. పేజి 2లో ▶

## ప్రస్తుతం సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి – మోదీ



పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అక్కడ యుద్ధం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని.. ఇది ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఇంధన సంక్షోభానికి దారితీసిందన్నారు. భారత్‌కు కూడా ఆందోళనకరంగా మారిందన్నారు. దేశంలో ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పేజి 2లో

### అమరావతిలో వరుస
## అగ్నిప్రమాదాలు

కుట్రకోణంపై దర్యాప్తు: హోంమంత్రి



2లో..

### విజయవాడ ఉగ్ర లింకు కేసు.. నిందితులకు రిమాండ్



2లో..

## నగరంలో పెట్రోల్,డీజిల్ కొరత లేదు

- బంకుల వద్ద బారులు తీరవద్దు
- సోషల్ మీడియా పుకార్లు నమ్మొద్దు: కమిషనర్




హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.నగరవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు. కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు. పేజి 2లో ▶

## కుటుంబాలకు బీమా కల్పించడం నేరమా?: భట్టి విక్రమార్క



హైదరాబాద్: బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా? అని నిలదీశారు.

“కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. 2లో▸

### పార్లమెంట్‌లో రూమ్ నెంబర్ 11 కేటాయింపు.. వైకాపా అభ్యంతరం




దిల్లీ: పార్లమెంట్‌లో వైకాపాకు మొదటి అంతస్తులోని 11వ నెంబర్ రూమ్‌ను స్పీకర్ ఓం బిర్లా కేటాయించారు. దీనిపై పార్టీ ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రూమ్ వెంటనే మార్చాలని స్పీకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు స్పీకర్ 12వ రూమ్ కేటాయించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా కేవలం 11 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వైకాపా అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మొదటి అంతస్తులో 9వ నెంబర్ రూమ్‌ను తెదేపాకు కేటాయించారు. స్పీకర్ కార్యాలయం.. పాత భవనం నుంచి పార్టీ ఆఫీసులను ఖాళీ చేయించి కొత్త భవనంలో రూమ్‌లు కేటాయిస్తోంది.

## ఎల్బీనగర్–హయత్‌నగర్ ఎలివేటెడ్ కారిడార్.. మంత్రి కోమటిరెడ్డి స్పష్టత



హైదరాబాద్: ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తర్వాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, పేజి 2లో ▶

## ద్వారకాతిరుమలలో నకిలీ టికెట్ల మహాస్కాం... విచారణా లేక కప్పిపుచ్చే కుట్రా?




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ ఏప్రిల్ 24

ఏలూరు జిల్లా ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో వెలుగులోకి వచ్చిన నకిలీ టికెట్ల స్కామ్ ఇప్పుడు సంచలనంగా మారింది. భక్తుల భక్తిని, నమ్మకాన్ని దోపిడీ చేసిన ఈ వ్యవహారం రోజురోజుకీ కొత్త అనుమానాలకు తావిస్తోంది.

విచారణ ఆదేశాలు... కానీ నమ్మకం ఎక్కడ?

దేవస్థానం ఈవో భద్రాజీ శాఖాపరమైన విచారణకు ఆదేశాలు జారీ చేసినప్పటికి

అది నిజాలను వెలికితీసే ప్రయత్నమా? లేక ముందే స్క్రిప్ట్ రాసుకున్న “క్లీన్ చిట్ డ్రామా”నా? అన్న సందేహాలు మొదటి రోజు నుంచే మొదలయ్యాయి.

సహోద్యోగులే విచారణ అధికారులు... ఇది ఎలా న్యాయం?

ఈ కేసులో విచారణ బాధ్యతలు అదే దేవస్థానానికి చెందిన అధికారులకు అప్పగించడం తీవ్ర విమర్శలకు దారితీసింది.

రోజూ కలిసి పనిచేసే అధికారులు

అదే వ్యవస్థలో ఉన్నవారు.

2లో..

## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్టేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపా÷–టం÷–మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10–20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్టిక్స్,, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిటైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్టేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

## ద్వారకాతిరుమలలో నకిలీ టికెట్ల మహాస్కాం...
## విచారణా? లేక కప్పిపుచ్చే కుట్రా?

మొదటి పేజీ తరువాయి

ఒకరికొకరు పరిచయాలు ఉన్నవారు.
ఇలాంటి వారు విచారణ చేస్తే...
నిజాలు బయటపడతాయా? లేక “మనవాళ్లను కాపాడే రిపోర్ట్” వస్తుందా?
అన్న అనుమానం భక్తుల్లో పెరుగుతోంది.
ప్రధాన నిందితుడు పరార్... ఎవరి అండ?
ఈ స్కామ్‌లో కీలకంగా భావిస్తున్న వ్యక్తి పరారవడం కేసును మరింత అనుమానాస్పదంగా మార్చింది.
ఎలా తప్పించుకున్నాడు?
ముందే సమాచారం ఇచ్చారా?
ఎవరు సహాయం చేశారు?
నోటీసులు ఇచ్చామని చెబుతున్నారు...
కానీ చర్యలు మాత్రం కనిపించడం లేదు.
ఒక్కరితో సాధ్యమేనా ఈ స్కాం?
నకిలీ టికెట్ల వ్యవహారం అంటే.
టికెట్ ప్రింటింగ్.
కౌంటర్ మేనేజ్‌మెంట్.
క్యూఆర్ కోడ్ లేదా రికార్డ్ వ్యవస్థ.
ఇవన్నీ కలిపి చూస్తే ఇది ఒక్క వ్యక్తి పని కాదు అనే అనుమానం బలపడుతోంది.
ఇది ఒక పెద్ద నెట్‌వర్క్ కాదా?
ఎంతమంది ఇందులో ఉన్నారు?
రోజుకు ఎంత డబ్బు చేతులు మారింది?
ఈ ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదు.
సమాచారం గోప్యం... ఎందుకు ఈ మౌనం?
విచారణ ఎక్కడికి చేరింది.?
ఎవరిని విచారించారు.?
ఏ సాక్ష్యాలు దొరికాయి.?
ఈ కీలక ప్రశ్నలపై దేవస్థానం పూర్తిగా మౌనం పాటిస్తోంది.
విలేకరులకు కూడా సరైన సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ప్రతిష్ట కాపాడటానికే నిజాలు దాచుతున్నారా?
దేవస్థానం పరువు దెబ్బతింటుందనే భయంతో
నిజాలను దాచిపెడుతున్నారా?లేక నిజంగా పారదర్శక విచారణ జరుగుతోందా.?
ఈ అనుమానాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి.
ఇది విచారణ కాదు... నాటకమని భక్తుల ఆగ్రహం.
భక్తులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. సహోద్యోగి కుమారుడిని కాపాడటానికే ఈ డ్రామా కాదా?
దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఎంతోమంది ప్రత్యేకమైన అధికారులు ఎన్నో దేవాలయాలు ఉండగా అదే దేవస్థానంలో పనిచేసే వ్యక్తులకు విచారణ ఆదేశాల అధికారులుగా నియమించడంపై పలు అనుమానాలు తాగిస్తుంది అనిభక్తుల డిమాండ్ ఒకటే పూర్తి నిజం బయటపెట్టాలి. ఈ స్కామ్‌లో
ఎవరు ఉన్నా ఎంత పెద్దవారైనా
పూర్తిస్థాయి విచారణ జరిపి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.
“కప్పిపుచ్చిన మరో పెద్ద స్కామ్ గా మిగిలిపోతుందనే భక్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు.
ఈ టిక్కెట్లు స్కాం ఈ యొక్క సెక్షన్ లోనే జరుగుతుందా?
మరియు వేరే సెక్షన్స్ లోని జరుగుతుందా?
అనేదానిపై ప్రత్యేక కథనంతో రేపటి మీ ముందుకు వస్తున్న
మీ జన సముద్రం న్యూస్

## కుటుంబాలకు బీమా
## కల్పించడం నేరమా?:

మొదటి పేజీ తరువాయి

సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి.

రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం” అని భట్టి విక్రమార్క అన్నారు.

## క్రైస్తవంలోకి మారినవారు ఎస్సీ
## హక్కులు పొందలేరు:

మొదటి పేజీ తరువాయి

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

## విజయవాడ ఉగ్ర లింకు కేసు..
## నిందితులకు రిమాండ్

మొదటి పేజీ తరువాయి

విజయవాడ: విజయవాడ ఉగ్ర లింకు కేసులో నిందితులు మహ్మద్ రెహ్మతుల్లా, మీర్జా సోహెల్, మహ్మద్ డానిష్‌లను విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం ఏప్రిల్ 6 వరకు రిమాండ్ విధించింది. దీంతో వారిని విజయవాడ కేంద్ర కారాగారానికి తరలించారు. విచారణ సందర్భంగా.. న్యాయవాదిని నియమించుకున్నారా? అని నిందితులను న్యాయమూర్తి ప్రశ్నించగా.. తాము నియమించుకోలేమని తెలిపారు. ఈ విషయాన్ని రాతపూర్వకంగా కోర్టుకు ఇవ్వాలని న్యాయస్థానం పేర్కొంది.

పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకొని సామాజిక మాధ్యమాల ద్వారా ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్న ఈ ముగ్గురినీ విజయవాడ టూటౌన్ పోలీసులు అరెస్టు చేసి.. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ సహా పలు సామాజిక మాధ్యమాల ద్వారా యువతను ఉగ్రవాద భావజాలంవైపు ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు. ఉగ్రవాద రిక్రూట్‌మెంట్, జిహాదీ కార్యకలాపాల కోసం అవసరమైన నిధులను వీరికి పాకిస్థాన్ హ్యాండ్లర్లు సమకూరుస్తున్నట్లు నిఘావర్గాలకు సమాచారం ఉంది. ఏపీలోనే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులతో వీరు గ్రూప్‌లను ఏర్పాటు చేసి.. అందులో ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, వారు ఉగ్రదాడుల కోసం సన్నద్ధమయ్యేలా పురిగొల్పుతున్నట్లు విచారణలో తేలింది.

## ఎయిమ్స్‌లో థైరాయిడ్ క్యాన్సర్
## నివారణకు రేడియో న్యూక్లైడ్ థెరపీ



గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్ ఐపీడీ బ్లాక్‌లోని న్యూక్లియర్ వైద్య విభాగంలో అత్యాధునిక గామా కెమెరా (స్పెక్ట్–సిటీ), హై డోస్ థెరపీ వార్డును ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా.అహంతేమ్ శాంతాసింగ్ మంగళవారం ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన గామా కెమెరా (స్పెక్ట్–సిటీ) ఇమేజింగ్ సాంకేతికత.. వ్యాధిని ముందుగానే నిర్ధరించడానికి సహాయ పడుతుందని ఆయన తెలిపారు. దీని ద్వారా సకాలంలో వైద్యం అందించడానికి, మెరుగైన క్లినికల్ ఫలితాలను సాధించడానికి తోడ్పడుతుందన్నారు.

థైరాయిడ్ క్యాన్సర్ రోగుల కోసం అధునాతన రేడియో న్యూక్లైడ్ థెరపీని అందించేందుకు హై డోస్ థెరపీ వార్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీతోపాటు ఇతర రాష్ట్రాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎయిమ్స్ నిబద్ధతను ఇది స్పష్టం చేస్తుందన్నారు. డీన్ అకడమిక్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్‌మోహన్, పరిపాలనా విభాగం డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, న్యూక్లియర్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ శరత్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి
## భారీగా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆమె హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వంహించారు. ఈ వీసీకి భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్, సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ హాజరయ్యారు. ఈ సందర్భంగా శైలజారామయ్యర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి తగిన కార్యాచరణతో పని చేయాలన్నారు. ఇక నవమి రోజున 27న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి రానున్నారని, అదేరోజు ఆయన చేతుల మీదుగా ఆలయాభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం ఉంటుందని.. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శిలాఫలం ఏర్పాటు పనులు పూర్తి చేయాలన్నారు. ఇక పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ , తదిత భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. మిథిలా స్టేడియంలో ప్రజాప్రతినిధులు, వీవీఐపీలు, వీఐపీలతో పాటు రామయ్య దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

శిఇప3.తూణభద్రాచలంలో మిథిలా స్టేడియంలో జరుగుతున్న శ్రీరామనవమి ఏర్పాట్లను కలెక్టర్ అంకిత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియంలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. 26న ఉదయం 9గంటల వరకు సబ్‌కలెక్టరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వీవీఐపీ, వీఐపీలకు బస చేసే అతిథి గృహాలకు నియమితులైన సెక్టారల్ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా గొడవలకు దిగితే పోలీసు సహకారం తీసుకొని సర్దుబాటు చేయాలని, దేవుడి దగ్గర అందరూ సమానమే అన్నారు. ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజు, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, డీఆర్‌డీవో విద్యాచందన, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో వరుస
## అగ్నిప్రమాదాలు

మొదటి పేజీ తరువాయి

రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమరావతిలో వరుసగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం.. అది కూడా ఒకే తరహాలో జరుగుతుండటంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతిలోని రాయపూడి సమీపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద గత అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని.. ఐదు అగ్నిమాపక శకటాలతో చాలా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.అమరావతిలో ఇటీవల జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించారన్నారు. ఆ రోజు సైతం జరిగిన అగ్నిప్రమాదం కూడా ఉద్దేశపూర్వకంగా జరిగిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అమరావతి ప్రాంతంలో గత కొద్ది రోజులుగా వర్షం కురిసినందున ఈ తరహా ఘటనలు జరగటానికి అవకాశాలు చాలా స్వల్పమని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. ÷రిళిమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దీన్ని చూసి ఓర్వలేక రాజధానిలో పైపులకు నిప్పు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయని మంత్రి అనిత సందేహం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ ప్రమాదంపై పోలీసు శాఖ అన్ని కోణాల్లో విచారణ చేస్తోందని మంత్రి అనిత వివరించారు.

## నగరంలో పెట్రోల్,డీజిల్
## కొరత లేదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బంక్‌ల వద్ద బారులు తీరవద్దని సూచించారు. సోషల్ మీడియా పుకార్లు నమ్మవద్దన్నారు.

## ప్రస్తుతం సరిపడా ఇంధన
## నిల్వలు ఉన్నాయి – మోదీ

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై రాజ్యసభలో మాట్లాడిన ఆయన.. భారత్‌కు హర్మూజ్ జలసంధి నుంచి కూడా చమురు నౌకలు వస్తాయని, అవి సురక్షితంగా మన పోర్టులకు చేరేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.“భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నాం. అక్కడ చిక్కుకున్న మన వారిని సురక్షితంగా తీసుకొచ్చాం. ఇప్పటివరకు 3.75లక్షల మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారు. దాడుల్లో కొంతమంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. గల్ఫ్ దేశాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నాం. అన్ని సమస్యలకు చర్చలు, సంప్రదింపులే ఏకైక పరిష్కార మార్గం” అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఎల్బీనగర్-హయత్‌నగర్ ఎలివేటెడ్
## కారిడార్.. మంత్రి కోమటిరెడ్డి స్పష్టత

మొదటి పేజీ తరువాయి

రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తర్వాత ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో.. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై నారాయణరెడ్డి ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లైఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా.. డబుల్‌డెక్కర్ రోడ్డును మంజూరు చేయించుకున్నామన్నారు.

# ప్రైవేట్ కన్నా ప్రభుత్వా ఆసుపత్రులే ప్రాధాన్యం.

- తాము పనిచేసే ఆసుపత్రుల్లోనే చికిత్స- ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెంపొందిస్తున్న భద్రాద్రి వైద్య సిబ్బంది.
- సాధారణ సిబ్బంది నుండి డాక్టర్ల వరకు
- మెరుగైన వైద్య సేవలకు నిలువెత్తు నిదర్శనం.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయి. ఈ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందే తాము సేవలందిస్తున్న అదే ఆసుపత్రుల్లో చికిత్స పొందడం విశేషంగా నిలుస్తోంది.నర్సింగ్ ఆఫీసర్లు , ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ , ఆఫీస్ సిబ్బంది నుండి డాక్టర్ల వరకు ఇదే తరహాలో తమ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు .సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమకు లభించే రీయింబర్స్‌మెంట్, హెల్త్ కార్డ్ వంటి సదుపాయాల కారణంగా పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులు లేదా కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించే పరిస్థితి ఉండగా, భద్రాద్రి జిల్లాలో మాత్రం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పనిచేసే సిబ్బంది ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. తాము పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులపైనే నమ్మకం ఉంచుతూ తమకు, తమ కుటుంబ సభ్యులకు అక్కడే చికిత్స చేయించుకుంటున్నారు.ఇటీవల పలువురు మహిళా



సిబ్బంది తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. కొద్ది నెలల క్రితం పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ ఆఫీసర్ మమత సిజేరియన్ ద్వారా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. వారం క్రితం అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ తగరం గణేష్ తన భార్యకు సుఖప్రసవం నిర్వహించి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అలాగే ఇల్లందు ఆసుపత్రిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న రజని సిజేరియన్ ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చారు.భద్రాచలం ఆసుప్రతిలో పనిచేస్తున్న డాక్టర్ ఆశా పర్వీన్ కి అదే ఆసుపత్రిలో సుఖప్రసవం జరిగింది.భద్రాచలం నర్సింగ్ సూపరింటెండెంట్ యశోద కూతురికి డెలివరీ తర్వాత పుట్టిన శిశువు వెంటనే ఏడుపు రాకపోతే కొన ఊపిరితో ఉన్న శిశువును సైతం ఆ ఆసుపత్రిలోని పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స చేసి ఊపిరి పోసారు.అలాగే గడిచిన ఒక సంవత్సరం కాలం లో పదుల సంఖ్య లో సిబ్బంది భద్రాచలం, మణుగూర్ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగాయి. ప్రసవాలే కాకుండా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు కంటి ఆపరేషన్లు, ఎముకల ఆపరేషన్లు, గర్భసంచి ఆపరేషన్లు, మరియు ఇతర



సేవలు సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో చికిత్స పొందారు.ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆసుపత్రులలో వసతులు వైద్య ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని ఈ సంఘటనలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు.అన్ని ఆసుపత్రుల్లో 24 గంటల వైద్య సేవలు, ఉచిత రక్త పరీక్షలు, టీఫా స్కానింగ్, ఏసీ వార్డులు, పరిశుభ్రమైన వాతావరణం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, రోగులకు అనుకూల సౌకర్యాలు,సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల స్థానికంగానే చికిత్స పొందేలా ఆసుపత్రి ఉద్యోగుల్లో నమ్మకం పెరుగుతోందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉండటంతో ఉద్యోగులు కూడా తాము పనిచేస్తున్న ఆసుపత్రులకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు.ఉచిత చికిత్స కి కార్పొరేట్ ఆసుపత్రులలో అవకాశాలు ఉన్నప్పటికీ ఉద్యోగులు తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వైనం ఇటీవల ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన నాణ్యమైన ఆధునిక వైద్య సేవలకు నిదర్శనం గా చెప్పవచ్చు .

# అభివృద్ధి పనుల నిధుల మంజూరు కై -ఎనుముల తిరుపతి రెడ్డికి వినతిపత్రం అందజేత

**వెల్దండ, మార్చి,25 (జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండలంలో పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి తగుళ్ల కొండల్ యాదవ్, మహమ్మద్ అన్వర్ పాష ప్రజల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రాథమిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ (డ్రైవేజ్), సీసీ రోడ్ల నిర్మాణం, స్మశాన వాటిక, పాఠశాల భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అలాగే వీ.+ తండా నుండి



పోతేపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ పనులు పూర్తి అయితే గ్రామ ప్రజలకు రాకపోకలు సులభమవడంతో పాటు పరిశుభ్రత, అభివృద్ధి మెరుగుపడుతుందని వివరించారు. గ్రామ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సూర్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో మూగజీవాలకు ఆహారం అందజేత,,




**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 24:**

శ్రీ సూర్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో కుర్మా చలం మనోజ్ కుమార్, వారి తండ్రిగారైన కుర్మా చలం సూర్యనారాయణ ఆశయాలలో భాగంగా మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల గోశాల యందు ఉన్న మూగజీవాలకు ఆహారంగా కూరగాయలు, చెరుకు రసం పిప్పి నీ సేకరించి ఆవులకు అందజేశారు, ఈ సందర్భంగా శ్రీ సూర్యనారాయణ సేవా సమితి నిర్వాహకులు, కూర్మ చలం మనోజ్ కుమార్, మాట్లాడుతూ వేసవికాలంలో మూగజీవాలు , ఆహారం,



త్రాగునీటి కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటాయని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వేసవికాలం ముగిసే వరకు సేవా కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వారి వెంట డా. టి. గంగయ్య, డా. ఎం. కుమారస్వామి, ఎన్. వెంకటరమణ, పవన్, రాజు నాయక్, మహేష్, శ్రీధర్, శృతి, అనూష, శిరీష, అఖిల, ఉన్నారు

# ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా మరియు వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు.మొదటగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల (ల్యాబ్), ఇన్‌పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవుట్‌పేషెంట్ వార్డులో ఉన్న ఒక బాలుడితో మాట్లాడి, కుక్క కాటు టీకా కోసం వచ్చినట్లు తెలుసుకుని, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారో, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో కారణాలను ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు, వెంటనే మెడికల్ అధికారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం (ఆప్రాన్) ధరించకపోవడాన్ని గమనించి, విధి సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సిబ్బంది డిప్యూటేషన్‌పై అధిక సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో



ముచ్చటించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలిస్తూ, ఇటీవల జరిగిన ఇంగ్లీష్ పరీక్షపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, రాబోయే గణిత పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, సులభ పాఠాలను పునరావృతం చేయిస్తూ విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు.విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. మెనూలో ఉన్న కొన్ని పదార్థాలు లేకపోవడంపై కారణాలు అడిగి తెలుసుకుని, వడ్డించిన ఆహారాన్ని తిని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలంటే మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు.

స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలంలో కూరగాయలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తాజా, నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మెనూలో ఉన్న బీట్‌రూట్, పాలకూర అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు గురించి విచారించి, ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్‌ను శుభ్రత పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ



గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు . విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు క్రమబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు వారికి సమగ్ర మార్గదర్శనం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సమయానుకూలంగా వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని, టీకాలు మరియు అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించేలా అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ యూనిఫాం నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ నుంచి కల్వకుర్తి వరకు ఆరు లైన్ల రహదారి నిర్మాణం చేయాలి

- చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్

**వెల్దండ, మార్చి,25 (జనసముద్రం న్యూస్)**

శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారిపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునేవారు లేరని చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు, అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోయామని అన్నారు, అలాగే తుక్కుగూడ నుండి కల్వకుర్తి వరకు ఒక సంవత్సరంలో సుమారు వందమందికి పైగా మృతి చెందాలని అలాగే వంద మందికి పైగా తీవ్ర గాయాల



పాలయ్యారని అన్నారు, పెరిగిన వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు లేకపోవడం వల్ల, ఉన్న రోడ్డుకు డివైడర్ లేక ప్రమాదాలు జరుగుతున్నా అన్నారు, తుక్కుగూడ నుంచి కల్వకుర్తి వరకు ఆరు లైన్ల రహదారిగా నిర్మాణం చేయాలని స్థానిక ఎంపీ మల్ల రవి మరియు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు

# మృత్యుని కుటుంబాన్ని పరామర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**వెల్దండ,మార్చి,25(జనసముద్రం న్యూస్)**

మండల పరిధిలో చేర్కూర్ గ్రామానికి చెందిన గొల్ల రమేష్ సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ మృతుడి నివాసానికి చేరుకొని నివాళులు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు అలాగే రమేష్ పిల్లలను చదువుకున్నంత వరకు చదువుపిస్తా గోలి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు, అలాగే ఈ ఘటన నేపథ్యంలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారి అధికారులతో మాట్లాడారు, అలాగే ప్రజల ప్రాణాల రక్షణ ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు,




ఈ కార్యక్రమంలో చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్, రాఘయిపల్లి సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అల్లిలుద్దీన్,ఉప సర్పంచ్ కొండల్, మాజీ ఉప సర్పంచ్ నరసింహ,బిఆర్ఎస్ నాయకులు మైసయ్య, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారుల విస్తరణలో భూ సేకరణ సమస్యలు త్వరగా పరిష్కరించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 24, 2026:**



మంచిర్యాల జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి దరఖాస్తుల పరిష్కారం పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు,

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 24, 2026:**





క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ నాయక్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని తెలిపారు. 100 రోజుల పాటు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, తెమడ పరీక్ష, ఎక్స్ రే తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని గుర్తించవచ్చని, సరైన సమయంలో చికిత్స అందించినట్లయితే పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో పరీక్షలు, చికిత్స, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అయినట్లయితే వ్యాధి నివారణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. క్షయ ప్రభావిత ప్రాంతాలలో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం జరుగుతుందని, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, పోషకాహార లోపం, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను గుర్తించడం ద్వారా క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని, ప్రజలు సొంత ఆలోచనతో మందులు వినియోగించకూడదని, ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వినియోగించాలని తెలిపారు. క్షయ వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు తప్పనిసరిగా వైద్యుల సూచన ప్రకారం మందులను వినియోగించాలని, వ్యాధి నయం అయిన తరువాత వైద్య పరీక్షల నివేదిక అనంతరం వైద్యుల సూచన మేరకు మాత్రమే మందుల వినియోగం ఆపాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు కీలు ఫౌండేషన్ ద్వారా డా. రాజ్ కిరణ్ సంస్థ ద్వారా న్యూట్రిషన్ కిట్లను అందించడం జరిగిందని, ఈ కిట్లు వినియోగించడం ద్వారా వ్యాధిని ఎదుర్కొనవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిశ్చయ భూషణ్ యోజన క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు పోషణ మధ్యము చికిత్స కాలం వరకు అందించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గిన, తుమ్మిన క్షయ క్రిములు బయటకు వస్తాయని, మాస్క్ ధరించినట్లయితే నియంత్రించవచ్చని, సాధ్యమైనంత వరకు గాలి, వెలుతురు ఉన్న ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. జిల్లాలో 759 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందని, పోషకాహారం కోసం డి బి టి ద్వారా 150 మంది రోగులకు 6 వేల రూపాయల చొప్పున పోషకాహారం కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలలో వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించడం, సమయానికి మందులు అందించడం జరుగుతుందని, జిల్లాలోని రోగులకు పోషకాహారం అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధి రహిత జిల్లాగా మంచిర్యాలను తీర్చిదిద్దుదామని తెలిపారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పొన్నారం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ తో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించి నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా వివరించాలని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవి అయినందున సకాలంలో నీటిని అందించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, వైద్యాధికారులు డా. అరుణ శ్రీ, డా. రమేష్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సి పి ఓ లు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి,





- **మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మమధుకర్24, 2026:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో, కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని, మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలు తీరును పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, ఇసుక కొరత లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. వీధి దీపాలు పగలు వెలుగకుండా అధికారులు పర్యవేక్షించాలని, విద్యుత్తును దుర్వినియోగం చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జ్యోత్స్న, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు,

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 24, 2026:**





ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చి విద్యుత్ బిల్లులను తగ్గించడమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని రెడ్ కో ఆదిలాబాద్ డి.ఎం. ఎల్. శ్రీనివాస్, టి జి ఎన్ పి డి సి ఎల్ ఎస్.ఈ. రాజన్న ఇతర అధికారులతో కలిసి ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పథకం అమలు చేయడం జరుగుతుందని, 1 కిలో వాట్ కు 30 వేల రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేల రూపాయల రాయితీ కాగా 18 వేల రూపాయల వరకు ప్రతి కిలోవాట్ కు, జి.హెచ్.ఎస్./ఆర్.డబ్ల్యూ.ఎ. (సాధారణ సౌకర్యాలు, ఈ.వి. చార్జింగ్) కోసం 500 కిలోవాట్ల వరకు రాయితీ అందుబాటులో ఉంటుందని, 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్తుకు 78 వేల రూపాయలు కాగా రాయితీ మొత్తం నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సోలార్ ద్వారా నెలవారి వినియోగం, విద్యుత్ బిల్లులు, కాలుష్యం తగ్గించుకోవచ్చని, మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా డిస్కం నుంచి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు, సోలార్ కు అనుకూలమైన సొంత రూఫ్ టాప్ కలిగి గతంలో సోలార్ రాయితీ పొంది ఉండకూడదని తెలిపారు. జాతీయ పోర్టల్ ద్వారా www.pmsuryaghar.gov.in లో, అధికృత వెండర్ల ఎంపిక, దరఖాస్తు ట్రాకింగ్ చేసుకోవచ్చని, 3 కిలోవాట్ల వరకు సోలార్ వ్యవస్థకు షూరిటీ అవసరంలేని వడ్డీ రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డి.ఈ. - మంచిర్యాల డి.మల్లేశం, ఎ డి ఈ - కమర్షియల్ జి. మోహన్ రెడ్డి, ఎ డి ఈ - మంచిర్యాల రూరల్ రాజశేఖర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన ర్యాలీ





**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 24 మార్చి**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగినది.

టి బి అంతం - మన అందరి పంతం. టి బి రహీత సమాజాన్ని -నిర్మిద్దాం. టి బి కి - పరీక్షలు ఉచితం. టి బి కి -మందులు ఉచితం వంటి నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి, టి బి వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు.

ఎవరికైనా రెండు వారాలకి మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవటం, రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, దగ్గులో తెమడ పడటం, అలసట వంటి మొదలగు లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

వ్యక్తి గత పరిశుభ్రత పై అవగహన కల్పించినారు. వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించి ,టి బి ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమములో డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు యేసు మని, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ,టిబి క్లస్టర్ కోఆర్డినేటర్ తిరుపతి,ఆశా కార్యకర్త సునీత,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిన్న హామీ ఇచ్చారు నేడు నెరవేర్చారు

**-రైతన్నకు తోడుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**-వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**




ఎలాంటి సమస్య అయినా సరే అడగగానే తీర్చే నాయకులున్నంత కాలం అభివృద్ధి పరుగులుపెడుతుంది అని అనడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరే సాక్ష్యం అని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. మహేష్ మాట్లాడుతూ.. రైతుల కోరికమీద మక్కలు కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రశీ ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరిగిన రైతులు నష్టపోకుండా ఉండాలనే సదుద్దేశంతో 24 గంటల్లోనే కరీంనగర్ జిల్లాలోనే ఏకైక మక్కల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కు కేటాయించడం ఎమ్మెల్యేకు రైతుల పట్ల చొప్పదండి నియోజకవర్గం పట్ల ఉన్న ప్రేమ కు నిదర్శనంగా నిలిచింది.ఒక రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన వాడిగా కొనుగోలు కేంద్రశీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి చొప్పదండి మండల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని మహేష్ అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు ఎలాంటి అవస్థలు పడకూడదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తమకు తెలియజేయాలని నిత్యం రైతులకు వెన్నంటి ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు చైర్మన్ మహేష్ తెలిపారు.

# గ్రామాల్లో పారిశుధ్య పనులు నిరంతరం నిర్వహించాలి,

- **జైపూర్ మండల ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 24:**





గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కార్యదర్శులు నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని, ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు అందించాలని జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు అన్నారు, మంగళవారం రోజున జైపూర్ మండలంలోని నర్సింగాపూర్ (ఎస్), శివారం, గ్రామాలను మొబైల్ యాప్ తనిఖీలలో భాగంగా సందర్శించారు, జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో, తడి చెత్త ,పొడి చెత్త, వేరువేరుగా సేకరించాలని, మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, సే గ్రీ గేషన్, షెడ్ నందు కంపోస్ట్ ఎరువు తయారు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంక్ లను నిర్ణీత సమయంలో శుభ్రం చేయించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షించాలని, అన్నారు, వారి వెంట పంచాయతీ కార్యదర్శులు సుప్రియ, ప్రవీణ్, ఉన్నారు

## భద్రాచలంలో సీతారాములకు నిజమైన గోత్ర ప్రవరలతో కళ్యాణం జరిపించండి.

- **దేవాదాయ శాఖకు ముఖ్యమంత్రి గారికి**
- **భక్తుల విజ్ఞప్తి.**

**జనసముద్రం న్యూస్ మార్చి 24 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



సీతాదేవి మహా సాద్వి, పతివ్రతా శిరోమణి. శ్రీరాముడు ఏక పత్నీ వ్రతుడు. వీరి కళ్యాణంలో బహు భార్యలు ఉన్న నారాయణని వరునిగా పేర్కొనడం భక్తుల మనోభావాలను అగౌరవించడమే అవుతుంది. శ్రీరామ భక్తురాలుపోకల. దమ్మక, సూచన లతో తాసిల్దారుగా పనిచేస్తున్న కంచర్ల గోపన్న (భక్త రామదాసు) భద్రాచలంలో శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయం నిర్మించారు. వందల సంవత్సరాలుగా భద్రాచలంలో నిజమైన గోత్ర ప్రవరలతో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతోంది. శ్రీరామునికి వశిష్ట గోత్రం, సీతాదేవికి గౌతమస గోత్రం చెప్తూ, సీతారాముల కళ్యాణం జరిపించడం దివ్య క్షేత్రం భద్రాచలంలో వందల సంవత్సరాలుగా జరుగుతున్నది. మాగురువుగారు చల్లా. కోదండరామయ్య శర్మగారు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆస్థాన (వశిష్టులు) పురోహితులుగా బాధ్యతలు నిర్వర్తించారు వారి వద్ద పౌరోహిత విద్య నేర్చుకున్న మేము సీతారాముల కళ్యాణం సమయంలో గురువుగారితో వారి వెంట ఉండి సీతారాముల కళ్యాణం తిలకించే వారము. ఆ సమయంలో సీతారాములకు గౌతమస, వశిష్ట గోత్రాలతో వివాహం జరిపించేవారు. వంటి మిట్టలోకూడా సీతారాముల కళ్యాణం లో వశిష్ట. గౌతమస గోత్రాలతోనే కళ్యాణం జరిపిస్తారని. పురోహిత ప్రముఖులు తెలిపారు. సీతారాముల కళ్యాణం లో మహాసాధ్వి సీతాదేవిని పెండ్లి కుమార్తెగా వర్ణిస్తూ పెండ్లి కుమారునిగా ఏకపత్నీ వ్రతుడైన శ్రీరాముని పేరు చెప్పకుండా బహు భార్యలు గల నారాయణుని పెండ్లి కుమారునిగా పేర్కొనడం సముచితం కాదని . ఈ చర్యలతో కోట్లాదిమంది భక్తుల మనోభావాలను ఇబ్బందులకు గురిచేస్తోంది. భద్రాచలంలో రాముడా లేక రామ నారాయణుడా అను వివాద పరిష్కారం కోసం న్యాయస్థానం ఉత్తర్వులతో ఐదుగురు సభ్యులతో వచ్చిన నిష్ణాతుల కమిటీ దృష్టికి కూడా మా అభిప్రాయం తెలియజేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. భారత సనాతన సాంప్రదాయాల ప్రకారం పార్వతి పరమేశ్వరులను, లక్ష్మీ నారాయణులను, సరస్వతి బ్రహ్మదేవులనుఆదిదంపతులుగా, సీతారాములను ఆదర్శ దంపతులుగా విశ్వసించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పరిస్థితులలో సీతారాముల కళ్యాణం అసత్యగోత్ర ప్రవరల తో నిర్వహించడం ఏ విధంగానూ సమర్ధనీయం కాదు. ఇటువంటి ప్రక్రియలతో దైవాపచారం జరిపిస్తే ప్రజలకు మేలుకు బదులు కీడు జరిగే అవకాశాలు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చే ప్రమాదం ఉందని భక్తులు అభిప్రాయ పడుతున్నారు. కావున భద్రాచలం దేవస్థానంవారు కొందరి స్వార్ధ ప్రయోజనాలు పక్కకు పెట్టి నిజమైన గోత్ర ప్రవరలతో భద్రాచలంలో సీతారాముల కళ్యాణం జరిపించాలని భక్తులు కోరుతున్నారు.

జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్
సర్వేజనా సుఖినోభవంతు.

## మార్చి 24తో దేశవ్యాప్తంగా అమలైన లాక్‌డౌన్‌కు ఆరు సంవత్సరాలు

- **కాంగ్రెస్ యువ నాయకుడు గొడిశాల అర్జున్ గౌడ్**

**ఎల్కతుర్తి, మార్చి 24(జనసముద్రం)**



ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు గొడిశాల అర్జున్ గౌడ్ తన అభిప్రాయాలను వెల్లడించారు. దేశ ప్రజల జీవితాలను ఒక్కసారిగా నిలిపివేసిన కరోనా లాక్‌డౌన్‌కు మార్చి 24తో ఆరు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా .2020 మార్చి 24న దేశవ్యాప్తంగా ప్రకటించిన లాక్‌డౌన్ ప్రతి ఒక్కరి జీవితంలో మర్చిపోలేని అధ్యాయంగా మిగిలిపోయింది. ఆ రోజుల్లో ప్రజలు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా పేదలు, కూలీలు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగాలు కోల్పోయిన వారు, ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలు ఇప్పటికీ ఆ ప్రభావం నుంచి పూర్తిగా బయటపడలేదు” అని ఆయన పేర్కొన్నారు. లాక్‌డౌన్ సమయంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు ప్రభుత్వ వ్యవస్థల లోపాలను స్పష్టంగా చూపించాయని ఆయన విమర్శించారు. అప్పటి పరిస్థితుల్లో ప్రజలకు తగిన సహాయం అందించడంలో ప్రభుత్వాలు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉండేదని అన్నారు. కష్టకాలంలో ప్రజలు చూపిన సహనం, పరస్పర సహకారం గొప్పదని, ఒకరికి ఒకరు తోడుగా నిలిచి సమాజం ఏకత్వాన్ని ప్రదర్శించిందని ఆయన కొనియాడారు. వైద్య సిబ్బంది, పోలీసులు, స్వచ్ఛంద సేవకులు చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. ఆరు సంవత్సరాల తరువాత కూడా ఆ అనుభవాలు మనకు ఎన్నో పాఠాలు నేర్పాయని, భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలకు మరింత రక్షణ, భరోసా కల్పించే విధంగా ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని గొడిశాల అర్జున్ గౌడ్ సూచించారు. లాక్‌డౌన్ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు ఆయన సానుభూతి తెలిపారు.

## నిద్రమత్తులో డ్రైవింగ్‌పై భీమారం పోలీసుల ప్రత్యేక చర్యలు-

## -డ్రైవర్లకు అవగాహన,భద్రతకు ప్రాధాన్యం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 24:**





రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,(ఐపీఎస్), ఆదేశాల మేరకు,మంచిర్యాల జోన్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎ .రాజేందర్ ఆధ్వర్యంలో రాత్రివేళల్లో నిద్రమత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో భీమారం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రాత్రివేళల్లో పహారా నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిద్రమత్తులో డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లను గుర్తించి,వారికి తక్షణమే విశ్రాంతి కల్పించే చర్యలు తీసుకుంటున్నారు. డ్రైవర్లకు ముఖం కడగించి,టీ తాగించడంతో పాటు కొంతసమయం వారితో మాట్లాడి నిద్రమత్తు తగ్గేలా చేసి, అనంతరం మాత్రమే ప్రయాణం కొనసాగించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ,అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకూడదని, అవసరమైతే విరామం తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రమాదాలను తగ్గించడం,ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా భీమారం ఎస్ఐ ఏ. రాజేందర్, పోలీస్ సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి,రాత్రి సమయంలో జాగ్రత్తగా వాహనాలు నడపాలని భీమారం ఎస్ఐ ఎ . రాజేందర్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ వద్దు - కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ముద్దు”

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 24**




మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ వైఖరి నచ్చక, కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజా పాలన మరియు ఇందిరమ్మ రాజ్యం పట్ల ఆకర్షితులై నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతురావు చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మద్దతుగా 187వ డివిజన్ కాకతీయ నగర్, అంబేద్కర్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎం.ఏ వహాబ్ ఈరోజు మైనంపల్లి హన్మంతురావు సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.?ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతురావు డాక్టర్ వహాబ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ “బీఆర్ఎస్ పార్టీ వద్దు - కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ముద్దు” అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రతిఇంటికీ సౌభాగ్యం చేకూరుతుందని, మల్కాజిగిరి అభివృద్ధి మైనంపల్లి హన్మంతురావుతోనే సాధ్యమని వారు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు మైనంపల్లి నాయకత్వానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా డాక్టర్ వహాబ్ స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాచలంలో సీతారాములకు నిజమైన గోత్ర ప్రవరలతో కళ్యాణం జరిపించండి.

దేవాదాయ శాఖకు ముఖ్యమంత్రి గారికి భక్తుల విజ్ఞప్తి.
జనసముద్రం న్యూస్ మార్చి 24 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.
సీతాదేవి మహా సాద్వి, పతివ్రతా శిరోమణి. శ్రీరాముడు ఏక పత్నీ వ్రతుడు. బహు భార్యలు ఉన్న నారాయణని వరునిగా పేర్కొనడం భక్తుల మనోభావాలను అగౌరవించడమే అవుతుంది. శ్రీరామ భక్తురాలుపోకల. దమ్మక, సూచన లతో తాసిల్దారుగా పనిచేస్తున్న కంచర్ల గోపన్న (భక్త రామదాసు) భద్రాచలంలో శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయం నిర్మించారు. వందల సంవత్సరాలుగా భద్రాచలంలో నిజమైన గోత్ర ప్రవరలతో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతోంది. శ్రీరామునికి వశిష్ట గోత్రం, సీతాదేవికి గౌతమస గోత్రం చెప్తూ, సీతారాముల కళ్యాణం జరిపించడం దివ్య క్షేత్రం భద్రాచలంలో వందల సంవత్సరాలుగా జరుగుతున్నది. మాగురువుగారు చల్లా. కోదండరామయ్య శర్మగారు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆస్థాన (వశిష్టులు) పురోహితులుగా బాధ్యతలు నిర్వర్తించారు వారి వద్ద పౌరోహిత విద్య నేర్చుకున్న మేము సీతారాముల కళ్యాణం సమయంలో గురువుగారితో వారి వెంట ఉండి సీతారాముల కళ్యాణం తిలకించే వారము. ఆ సమయంలో సీతారాములకు గౌతమస, వశిష్ట గోత్రాలతో వివాహం జరిపించేవారు. వంటి మిట్టలోకూడా సీతారాముల కళ్యాణం లో వశిష్ట. గౌతమస గోత్రాలతోనే కళ్యాణం జరిపిస్తారని. పురోహిత ప్రముఖులు తెలిపారు. సీతారాముల కళ్యాణం లో మహాసాధ్వి సీతాదేవిని పెండ్లి కుమార్తెగా వర్ణిస్తూ పెండ్లి కుమారునిగా ఏకపత్నీ వ్రతుడైన శ్రీరాముని పేరు చెప్పకుండా బహు భార్యలు గల నారాయణుని పెండ్లి కుమారునిగా పేర్కొనడం సముచితం కాదని . ఈ చర్యలతో కోట్లాదిమంది భక్తుల మనోభావాలను ఇబ్బందులకు గురిచేస్తోంది. భద్రాచలంలో రాముడా లేక రామ నారాయణుడా అను వివాద పరిష్కారం కోసం న్యాయస్థానం ఉత్తర్వులతో ఐదుగురు సభ్యులతో వచ్చిన నిష్ణాతుల కమిటీ దృష్టికి కూడా మా అభిప్రాయం తెలియజేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. భారత సనాతన సాంప్రదాయాల ప్రకారం పార్వతి పరమేశ్వరులను, లక్ష్మీ నారాయణులను, సరస్వతి బ్రహ్మదేవులనుఆదిదంపతులుగా, సీతారాములను ఆదర్శ దంపతులుగా విశ్వసించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పరిస్థితులలో సీతారాముల కళ్యాణం అసత్యగోత్ర ప్రవరల తో నిర్వహించడం ఏ విధంగానూ సమర్ధనీయం కాదు. ఇటువంటి ప్రక్రియలతో దైవాపచారం జరిపిస్తే ప్రజలకు మేలుకు బదులు కీడు జరిగే అవకాశాలు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చే ప్రమాదం ఉందని భక్తులు అభిప్రాయ పడుతున్నారు. కావున భద్రాచలం దేవస్థానంవారు కొందరి స్వార్ధ ప్రయోజనాలు పక్కకు పెట్టి నిజమైన గోత్ర ప్రవరలతో భద్రాచలంలో సీతారాముల కళ్యాణం జరిపించాలని భక్తులు కోరుతున్నారు.
జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్
సర్వేజనా సుఖినోభవంతు.

## చొప్పదండిలో బిజెపి ప్రశిక్షణ మహా అభియాన్ శిబిరం



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా శాఖ ఆదేశాల మేరకు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రశిక్షణ శిబిరాన్ని చొప్పదండి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ యందు మంగళవారం శిక్షణ శిబిరం నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చరిత్ర వికాసం గురించి ఈ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త బూతు స్థాయి నుండి ప్రతిష్టంగా పనిచేయాలని కోరారు. రెండవ వక్తగా బత్తుల లక్ష్మీనారాయణ గారు కార్య విస్తరణ గురించి, మూడవ వక్తగా కన్నబోయిన ఓదెలు సైద్ధాంతిక భూమిక గురించి, నాల్గవ వక్తగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి అంత్యోదయ కాలంశం గురించి, ఐదవ వక్తగా చేపూరి సత్యనారాయణ సోషల్ మీడియా కాలంశం గురించి, ఆరవ వక్తగా తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ కార్య పద్ధతి కాలంశం గురించి, ఏడవ వక్తగా కరండ్ల మధుకర్ గ బూత్ నిర్వహణ మన్ కీ భాత్ కాలంశం గురించి వివరించినారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, జిట్ట కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు, బూత్ కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు ప్రయాణంలో పోయిన టెన్త్ మెమో

## -- తిరిగి ఇవ్వాలని విద్యార్థి విజ్ఞప్తి

**చింతపల్లి మండలం, మార్చి 24 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి.**




చింతపల్లి మండలం నుండి కుర్మేడు గ్రామానికి బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో ఓ విద్యార్థి తన 10వ తరగతి మెమోను కోల్పోయిన ఘటన చోటుచేసుకుంది.
మండల పరిధి లోని కుర్మేడు గ్రామానికి చెందిన సందగల్ల నవదీప్ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో తన ఒరిజ మెమో మిస్సైనట్లు తెలిపారు. ప్రయాణం ముగిసిన అనంతరం తన వద్ద మెమో లేకపోవడం గుర్తించిన ఆయన, బస్సులో లేదా ప్రయాణ సమయంలో ఎక్కడో పడిపోయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. టెన్త్ మెమో విద్యార్థి భవిష్యత్తుకు కీలకమైన పత్రం కావడంతో ఈ ఘటనపై విద్యార్థి ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఈ మేరకు ఎవరైనా ఆ మెమోను కనుగొన్నట్లయితే దయచేసి సంబంధిత వ్యక్తికి అందజేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు అప్పగించాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు. మెమో దొరికిన వారు సహృదయంతో స్పందించి విద్యార్థికి అందజేస్తే అతని విద్యాభవిష్యత్తుకు ఎంతో మేలు జరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# ఇప్పట్లో ఆ ఆలోచన లేదు - కరీనా కపూర్

ఆర్కే(రాజ్‌కపూర్) స్టూడియోస్‌తో భావోద్వేగ అనుబంధం ఉన్నప్పటికీ ఇప్పట్లో దాన్ని పునరుద్ధరించే ఉద్దేశం లేదంటోంది బాలీవుడ్ నటి కరీనా కపూర్. దివంగత ప్రముఖ హిందీ చిత్ర నటుడు, దర్శకనిర్మాత రాజ్‌కపూర్ 1948లో ‘ఆర్కే స్టూడియోస్’ని ప్రారంభించారు. హిందీ సినిమా చరిత్రలో ఎన్నో క్లాసిక్ చిత్రాలను తెరపై ఆవిష్కరించిన ఆర్కే స్టూడియోస్‌కు ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానం ఉంది. ఇటీవల తమ తండ్రి నిర్మాణసంస్థను కపూర్ వారసులు తిరిగి ప్రారంభిస్తారని వస్తున్న ఊహాగానాలపై నటి కరీనా కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించింది.

ప్రస్తుతానికి అలాంటి ప్రణాళిక లేదని స్పష్టం చేశారు. కరీనా మాట్లాడుతూ “ఆర్కే స్టూడియోస్’ విషయంలో వస్తోన్న వార్తలు నిజం కాదు. మా ఫ్యామిలీ గ్రూప్‌లో కూడా దీని గురించి చర్చ జరిగింది. అందరూ ఇది జరగదనే అన్నారు. ప్రేక్షకులు మాత్రం ఇది జరగాలని కోరుకుంటున్నట్లు నాకు అనిపిస్తుంది. రణ్‌బీర్ నటనపైనే దృష్టి పెట్టాడని అనుకుంటున్నాను. అతనికి నటన అంటే చాలా ఇష్టం. ప్రస్తుతం ఇండియాలో అతనే అత్యుత్తమ నటుడని నేను భావిస్తున్నాను. అందుకే అతని దృష్టి దానిపైనే ఉంది. కానీ, ఆర్కే స్టూడియోస్‌ని పునరుద్ధరించే ప్రణాళికలు మాత్రం చేయడం లేదు. దీని గురించి రణ్‌బీర్ ఆలోచించాలి. ఎందుకంటే నేను ఒక దర్శకురాలిగా లేదా నిర్మాతగా ఆలోచించగలనని అనుకోవడం లేదు” అని చెప్పింది.

మినీ సిరీస్ చేయాలనుంది..

“ఈ ఏడాది భిన్నంగా ఏదైనా చేయాలని అనుకుంటున్నా. కొత్తగా సవాలుతో కూడిన పాత్రలు ప్రయత్నించాలి. నేను మేఘనా గుల్జార్‌తో కలిసి ఎప్పుడూ పని చేయలేదు. ఆమె ఒక అద్భుతమైన దర్శకురాలు. ఇప్పుడు నేను ఆమె తెరకెక్కిస్తున్న సినిమాలో నటిస్తున్నా. వాస్తవిక అంశాలపై ఆధారపడి ఉంటుందీ చిత్రం. దీనిని తెరపై చూసేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఒక మంచి షో లేదా మినీ సిరీస్ లాంటివి చేయాలని ఉంది”.

# ఇది వరంలా ఉంది.. రజనీకాంత్‌కు రిప్లై ఇచ్చిన ‘ధురంధర్ 2’ డైరెక్టర్





తాజా బ్లాక్‌బస్టర్ ‘ధురంధర్ 2’పై సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనాన్ని చూసి.. ఆదిత్య ధర్ పనితీరును మెచ్చుకుంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆదిత్యను బాక్సాఫీస్ కా బాప్’ అని ప్రశంసించడమే కాకుండా సినిమా అద్భుతంగా ఉందని రజనీకాంత్ కొనియాడారు. ఈ సందర్భంగా హీరో రణవీర్ సింగ్, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతి భారతీయుడు చూడాల్సిన సినిమా అని అన్నారు. రజనీకాంత్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

తలైవా పోస్ట్‌కు ఆదిత్య ధర్ ఎమోషనల్ రిప్లై పెట్టారు. “మేమందరం వినోదం అనే పదానికి మీ ఒక్కరినే బెంచ్‌మార్క్‌గా చూస్తూ పెరిగాము. దశాబ్దాలుగా మమ్మల్ని విజిల్స్ వేయించేలా, నవ్వించేలా, భావోద్వేగానికి గురయ్యేలా.. మీరు వినోదానికి అసలైన అర్థం చెప్పారు. ఇప్పటికీ అదే స్టైల్.. అదే గ్రేస్‌తో మీరు చేస్తున్న మ్యాజిక్ అద్భుతం. అలాంటిది మీరు ‘ధురందర్ 2’ను తప్పక చూడాల్సిన చిత్రం అని చెప్పడం నా జీవితంలో అతిపెద్ద ‘సూపర్‌స్టార్’ మూమెంట్‌గా అనిపిస్తోంది. పెద్ద కలలు కనేలా మమ్మల్ని ప్రోత్సహించిన వ్యక్తి నుంచి అందిన ఈ ప్రశంస ఒక వరంలా ఉంది. మీ మాటలకు నా హృదయం ఉప్పొంగుతోంది” అని దర్శకుడు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

మార్చి 19న విడుదలైన ‘ధురంధర్ 2’ చరిత్ర సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ఇప్పటికే రూ.750 కోట్ల మార్కును దాటి రికార్డులు తిరగరాస్తోంది. రజనీకాంత్‌తో పాటు అల్లు అర్జున్, మహేశ్ బాబు, నాగార్జున వంటి ఇతర అగ్ర తారలు కూడా ఈ సినిమాపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే.



# ఏదైనా పవనే స్వయంగా వెల్లడిస్తారు

కథానాయకుడు పవన్ కల్యాణ్ ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమా ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. అయితే మరోవైపు ఆయన తదుపరి చిత్రాల కోసం పలువురు దర్శకులతో చర్చలు జరుపుతున్నట్లు నెట్టింట ప్రచారం మొదలైంది. ఈ నేపథ్యంలోనే ఆ వార్తల్ని ఖండిస్తూ ఆయన సొంత నిర్మాణ సంస్థ పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ నుంచి ఓ ప్రకటన విడుదలైంది. పవన్ ఎలాంటి కొత్త సినిమాలకూ అంగీకారం తెలుపలేదని.. ఆయన కొత్త ప్రాజెక్ట్‌ల గురించి వస్తున్న వార్తల్లో నిజం లేదని స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతం కొత్త సినిమాలు ప్రారంభించే తక్షణ ప్రణాళికలేం లేవని.. ఏవైనా కొత్త అప్‌డేట్‌లు ఉంటే అధికారిక మార్గాల ద్వారా తెలియజేస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ‘ఓజీ 2’ విషయానికొస్తే.. దానికి సంబంధించి ఏదైనా అప్‌డేట్ ఉంటే సరైన సమయంలో పవన్ కల్యాణే స్వయంగా పంచుకుంటారని తెలిపారు.



# మనుషులు, సైతాను ఎదురెదురుగా ఉంటే..

మలయాళ స్టార్ టొవినో థామస్ నటించిన లేటెస్ట్ మూవీ ‘పళ్లిచట్టంబి’. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వంలో నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మించారు. ఏప్రిల్ 10న తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. సోమవారం టీజర్‌ను విడుదల చేశారు.

ఒక పురాతన చర్చి నేపథ్యంతో ఆసక్తికరంగా ఈ టీజర్ ప్రారంభమవుతుంది. ఆ చర్చి మీద కొందరు దెయ్యాల్లాంటి మనుషుల కన్నుపడుతుంది. ఆ రాక్షసులు అమాయకులైన ప్రజల్ని హింసిస్తారు. ‘మనుషులు, సైతాను ఎదురెదురుగా ఉండే ప్రదేశంలో దేవుడితో పనేంటి..’ అనే డైలాగ్ కథలోని కాన్‌ఫ్లిక్ట్ ఎలా ఉండబోతోంది అనే అంశాలపై క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది.


ఈ చర్చిని, అమాయక ప్రజల్ని కాపాడేందుకు టొవినో థామస్ ఎలాంటి పోరాటం చేశాడు అనేది చూపించారు. 1950--60 బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో టొవినో సరికొత్తగా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నాడు. కయదు లోహర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో విజయరాఘవన్, సుధీర్ కరమన, బాబురాజ్, వినోద్ కేదమంగళం ఇతర పాత్రలు పోషించారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందించాడు.

# చిన్నప్పుడు ఆ సమస్యకు థెరపీ తీసుకొన్నా - సమీరా రెడ్డి

ఏ విషయం గురించైనా మాట్లాడుతూ ప్రశంసలు అందుకుంటుంటారు నటి సమీరా రెడ్డి. తాజాగా ఆమె తన చిన్నతనంలో ఎదుర్కొన్న వేధింపుల గురించి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ముఖ్యంగా నత్తి కారణంగా తాను ఎదుర్కొన్న అవమానాలు తన ఆత్మవిశ్వాసాన్ని ఎలా దెబ్బతీశాయో వివరించారు.

“నేను చిన్నప్పుడు నత్తి సమస్యతో పెరిగాను. దానివల్ల చాలా వేధింపులకు గురయ్యాను. ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందేందుకు నాకు ఎన్నో ఏళ్లపాటు థెరపీ అవసరమైంది. ఇప్పటికీ నేను మాట్లాడేటప్పుడు తడబడితే, ఎవరైనా వింతగా చూస్తే అది నన్ను ఎంతగానో బాధ పెడుతుంది. చిన్నప్పుడు మనపై వేసే ముద్ర మన మనసులో ఎంత బలంగా నాటుకుపోతాయో చెప్పడానికి ఇదే నిదర్శనం. పిల్లలను మనం పిలిచే విధానం కూడా వారిపై ప్రభావం చూపుతుంది. వారిపై వేసే చిన్నపాటి ముద్రలు కూడా వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. తాము వెనకబడినవాళ్లమని పదేపదే వినడం వల్ల పిల్లలు కొత్త విషయాలను నేర్చుకోవడానికి భయపడతారు. ఆ అపనమ్మకం వారి వ్యక్తిత్వాన్ని మారుస్తుంది. చివరికీ తాము ఏం చేయలేమనే భావనకు వచ్చేస్తారు. ఇది వారి భవిష్యత్తును ఎంతో ప్రభావితం చేస్తుంది” అని సమీర అన్నారు.

“ఒక్క విషయంలో వెనకబడి ఉన్నంతమాత్రాన అది మన వ్యక్తిత్వాన్ని నిర్ణయించదని నేను నా పిల్లలకు చెబుతుంటాను. పిల్లలకు ప్రోత్సాహం, మద్దతు లభించినప్పుడు వారిలో సహజంగానే పట్టుదల పెరుగుతుంది. విమర్శలకు బదులుగా మద్దతును అందించినప్పుడే వారు సవాళ్లను నేర్చుకోవడానికి ఒక అవకాశంగా చూస్తారు” అని సమీర వివరించారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,మార్చి,25,2026

## ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 24:**
ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు.
ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సంప్రదాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటల నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది.
ఈ కార్యక్రమంలో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ గరుత్మంతుని సన్నిధులు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు.
అనంతరం ఉదయం 11.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ప్రశాంతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మార్చి 25న " హరిద్రా ఘటనం" తో ఒంటిమిట్ట శ్రీరాముని కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 24:**
ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవాలు మార్చి 25న "హరిద్రా ఘటనం"(పసుపు దంచే కార్యక్రమం) తో అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి.ఇందులో భాగంగా బుధవారం ఉదయం గర్భాలయం లోపల పసుపు కొమ్ములకు, రోళ్ళు, రోకళ్లకు స్వామి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పసుపు కొమ్ములను పోసి సాంప్రదాయ బద్దంగా రోలులో దంచనున్నారు. తద్వారా శ్రీ సీతా రామ కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభమవుతాయి. పసుపు దంచే కార్యక్రమంలో వచ్చిన పసుపును ఉత్సవరులకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో తలంబ్రాల తయారీకి ఉపయోగిస్తారు.

## ఎంపీ అభివృద్ధి చూసి ఓర్వలేక దుష్ప్రచారం. మండల యాదవ సంఘం, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఖండన




**జనసముద్రం న్యూస్ మార్చి 24**
**ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల.**
ఏలూరు పార్లమెంటు పరిధిలో అభివృద్ధి చూసి తట్టుకోలేక కొందరు రాజకీయ ప్రత్యర్థులు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పై దుష్ప్రచారం చేస్తున్నారని ఏలూరు జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు కంపసాటి రామ కృష్ణ మంగళవారం ద్వారకాతిరుమల యాదవ్ కళ్యాణ మండపం వద్ద జరిగిన పత్రిక సమావేశంలో విమర్శించారు . మొయినాబాద్ డ్రగ్ కేసులో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ కి ఎటువంటి సంబంధం లేదని ఖండించారు .ఆధారాలు లేకపోయినా కొందరు ప్రత్యర్థులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఏలూరు జిల్లా యాదవ సంఘం సెక్రెటరీ కూరాకుల బుజ్జి ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు దగ్గరగా ఉంటున్నారని , ఆయన మంచితనం గురించి ప్రజలకు పూర్తిగా తెలుసని , ఆయనపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ ఉద్దేశాలే నని , ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.
ముందుగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం తగదని, బీసీ వర్గాలపై దాడి చేయాలని ఉద్దేశంతోనే ప్రచారం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు సాయిల రమేష్, అధ్యక్షులు పాకనాటి శ్రీమన్నారాయణ, యాదవ్ సంఘం మండల యూత్ అధ్యక్షులు రాంబాబు, టౌన్ ప్రెసిడెంట్ ములకాల పానకాల తదితరులున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా...!

**కుక్కునూరు, 24 మార్చి 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ**




సీపీఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుక్కునూరు మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట మంగళవారం సి. పి. ఐ కుక్కునూరు మండల కమిటీ ఆధ్యర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య, ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా. శ్యామల మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు ఎదురుకుంటున్న ముఖ్యమైన సంసాయాలు ఐనా పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కుక్కునూరు మండలాన్ని ప్రాతిపదికన యూనిట్ గా పరిగణించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్ అండ్ ఆర్ కుటుంబ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. కుక్కునూరు మండలంలో ఇసుక ర్యాంపుల అక్రమాలపై రెవెన్యూ ,పోలీస్ అధికారులు తాగిన చర్యలు తీసుకుని తెలంగాణాకు అక్రమ రవాణా జరగకుండా అడ్డుకట్ట వేయాలని తెలిపారు.కాగా ర్యాంపుల్లో లోడ్ చేసే యంత్రాలను తొలగించి గిరిజన,గిరిజనేతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల్లో తిష్ట వేసిన మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో సోడే. నాగేష్, సోడే. రమేష్, మడకం. ఉంగా, ఇరమయ్య, సోము, భీమా,మడకం .దేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు "రైతున్న మీ కోసం" కార్యక్రమం కూడా చైర్మన్ & టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపా నంద రెడ్డి




**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చి 25**
**(ప్రతినిధి: పాణ్యం లోకేష్ బాబు)**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైతుల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు
ఇంటింటికీ వెళ్లి రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించబడును.
**నేడు,25 : బుధవారం**
**సమయం: సాయంత్రం 4:00 గంటలకు తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం, సూరపూ రాజు పల్లి గ్రామం**
కోడూరు మండల నేతలకు ,మీడియా మిత్రులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ & తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ప్రత్యేకంగా ఒక ప్రకటన రూపంలో తెలిపారు

## .పాత్రికేయుడు కష్టానికి ఫలితం దక్కింది

**-ఆ పాత్రికేయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రిన్సిపాల్.**
**-త్రికరణ శుద్ధిగా పనిచేయడంతోనే కుందుర్పి కోట అభివృద్ధికి చర్యలు సాధ్యం.**
**-ఆ పాత్రికేయుడు ఏ పత్రికలో పనిచేసిన వన్నె తెచ్చే విధంగా మనం పత్రిక సీనియర్ జర్నలిస్టుకు కృషి.**
**-కుందుర్పి ఋషి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ,అరుణ.**




**కుందుర్పి, మార్చి , 24,జనసముద్రం న్యూస్:**
కుందుర్పి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గత పాతికేళ్లుగా కుందుర్పిలో వెలసి కోటల పైన, శీధిలవ్యవస్థకు చేరిన మెట్ల పైన ,కుందుర్పమ్మ చరిత, ఘనత , దేవాలయాల చరిత్ర కథనాలను పుంకాల పుంకాలుగా మలిచిన విషయం
పాఠకులకు విధితమే. అయితే ఆ పాత్రికేయుడు బోయ, కోదండరాములు అనేక పత్రికలలో పనిసిన కోటలుపైన, కుందుర్పమ్మా దేవత చరిత్ర వార్త కథనాలను మలచినందుకు ఇన్నాళ్లకు ఏట్టకేలకు నీ ఫలితం దక్కిందని, కుందుర్పి ఋషి సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, టీ, అరుణ పేర్కొన్నారు. ఆ పాత్రికేయుడికి ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలను చరవాణి ద్వారా సోమవారం తెలియజేశారు. జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే అన్నారు. అందులో భాగంగా గుత్తి,కుందుర్పి కొండ కోటల అభివృద్ధికి ప్రణాళికల సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అరుణ మాట్లాడుతూ. గత పాతికేళ్లుగా ఎలాంటి ఫలితాన్ని ఆశించకుండా అనేక పురాతన ప్రాచీన దేవాలయాలు చరిత్ర కుందుర్పి కోటలు , అపార ఘన చరిత్ర ,ఆధ్యాత్మిక చింతన ,భవిష్యత్తు తరాలకు కను మరుగువుతున్న వార సత్వా సంపద పరిరక్షణ, శిల్పకళా సంపద పైన జిల్లాస్థాయి పురావస్తుశాఖ ప్రదర్శనశాల అధికారులను కదిలించేలా అనేక కథనాలను ప్రచురించేలా పనిచేశారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో త్రికరణశుద్ధిగా ఏ రంగంలోనైన ఎవరు పనిచేసిన ఒకరోజు వారికి గుర్తింపు తప్పనిసరిగా వస్తుందన్నారు. ఆకోవకు చెందిన వారే సీనియర్ కుందుర్పి జర్నలిస్ట్ కోదండని చెప్పారు. ఆయన అనేక పత్రికలలో పని చేశారని, ఏ పత్రికలో ఆయన పనిచేసిన ఆ పత్రికకు వన్నె తెచ్చే విధంగా పనిచేయడం చాలా గొప్ప విషయం అన్నారు. అపార ఘన చరిత్ర కల అతి ప్రాచీన పంచలింగా ఆలయం చరిత్ర ఘణం, ప్రస్తుత దయనీనిస్థితి చేరిన వైనంను వెలుగులోకి తీసుకొచ్చి ఆ జర్నలిస్ట్ ప్రస్తుత ప్రభుత్వ జాబితాలో నమోదు దశలో తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారన్నారు.
అంకితభావంతో పనిచేయడంతోనే ఆ జర్నలిస్టుకు ప్రజలు అనేక సత్కారాలు, సన్మానం అందుకున్న ఘనత దక్కిందన్నారు. జర్నలిస్టు సంఘాలను నేతల సూచించిన సలహాలు మేరకు విది నిర్వహణలో నిబద్ధతతో నిజాయితీగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి పనిచేస్తే మీ సేవలను ప్రజలు తప్పకుండా గుర్తిస్తారని గుర్తింపు వస్తుందని ఆ దిశగా పనిచేయడం విశేషం అన్నారు.

## మధ్యాహ్న భోజన నాణ్యతపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆకస్మిక తనిఖీ: స్వయంగా రుచి చూసి అధికారులకు కీలక ఆదేశాలు

**గన్నవరం జనసముద్రం సురేష్**
విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం రుచిగా శుచిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. మంగళవారం ఆయన ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలు అవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే నేరుగా భోజనశాలకు వెళ్లి, విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ఆహారం నాణ్యతను పరిశీలించిన ఆయన, విద్యార్థులతో కాసేపు ముచ్చటించి భోజనం ఎలా



ఉందో అడిగి తెలుసుకున్నారు.
అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కేవలం కడుపు నింపడమే కాకుండా, అది రుచిగా, అత్యంత శుచిగా ఉండేలా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



ఆహార నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. భోజనం సిద్ధమైన తర్వాత విద్యార్థులకు వడ్డించే ముందు, ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఆ ఆహారాన్ని రుచి చూసినాణ్యతనుధృవీకరించాలని ఆయన ఆదేశించారు

## ఎన్నికల హామీలను నెరవేర్చాలి..! సిపిఐ, వేలేరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో ర్యాలీ...!






**వేలేరుపాడు, 24 మార్చి 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**
కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వేలేరుపాడు నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అన్ని ప్రాంతాలలో ర్యాలీ కార్యక్రమంచేపడుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పించన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయిలు ఇవ్వాలని, పెంచిన గ్యాస్, పెట్రోల్., డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని, ఉపాధి హామి పథకానికి నాలుగు లక్షల కోట్లు నిధులు విడుదల చేయాలని, అర్హులైన ప్రతీ పేదవాడికి ఇంటి స్థలం, ఇల్లు తక్షణమే మంజూరు చేయాలని,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,పెద్దవాగు ప్రాజెక్టు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్స్ లో పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్, మండల కార్యదర్శి బాడిశ రాము, నాయకులు బంధం నాగేశ్వరావు, మడివి కామయ్య, పిట్టా వీరయ్య, కరటం వెంకటేశ్వర్లు, బుడిబుటి జానుబాబు, బంధం రమాదేవి, మడకం విజయ్, గడుపుల భీమరాజు, కాకా ముత్యాలరావు, పిట్ట జయ, బంధం సుక్కమ్మ, బంధం జ్యోతి, సోడే చినమ్మి పెడకం వెంకటేశ్వరావు, మడకం దుర్గారావు, కుంజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై దాడులను ఖండించాలి యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలి.

**- గ్యాస్ ధరలు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.**
**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రవి**




**కుక్కునూరు, 24 మార్చి 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**
ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కొనసాగిస్తున్న సామ్రాజ్యవాద దాడులను తీవ్రంగా ఖండిస్తూ, యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రవి డిమాండ్ చేశారు. ఈ యుద్ధంలో నిరపరాధ ప్రజలు, చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం
దారుణమని ఆయన అన్నారు. పెరిగిన గ్యాస్ ధరలను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు ఆధ్వర్యంలో కుకునూరులో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రంథాలయం వద్ద నుంచి కుకునూరు మెయిన్ రోడ్ వరకు గ్యాస్ సిలిండర్లు, కట్టే పుల్లలతో ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యుద్ధ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగి, దాని ప్రభావం భారతదేశ ప్రజలపై తీవ్రంగా పడుతోందని తెలిపారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధర రూ.60 పెరగడంతో పాటు గ్యాస్ కొరత రోజురోజుకూ తీవ్రమవుతోందని అన్నారు. ఇరాన్‌పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్యాస్ ధరలనువెంటనే తగ్గించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పెరుగుతున్న ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సబ్సిడీలు పెంచి ప్రజలకు ఉపశమనం కల్పించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశ ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని విమర్శించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ, ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, వ్య.కా.స జిల్లా నాయకులు మహంకాళి,గూడేళ్ల వెంకట్రావు, జీవరత్నం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్, ప్రజా సంఘాలు నాయకులు షేక్ వలిపాషా,మేడిపల్లి బాబు, పట్ల లక్ష్మయ్య, పూలదాసు రమేష్, కారం వెంకట్రావు, సిరిబత్తుల సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 24:
బోడగల వెంకటసుబ్బమ్మ కు సీఎం రిలీఫ్ ఫండ్ 66,400 రూపాయలు చెక్కును మంగళవారం రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి చ మర్తి జగన్మోహన్ రాజు అందజేశారు. ఇందులో పాల్గొన్న నాయకులు మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య నామాల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.


# మిట్స్ కాలేజి బస్- కార్ డీ ఒకరు మృతి





జనసముద్రం న్యూస్, మదనపల్లి, 24 మార్చి :-
అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం మగసార్లమర్రి వద్ద మీట్స్ కాలేజ్ కు చెందిన బస్సును బి.కొత్తకోట నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో బి.కొత్తకోట ఎస్ఎల్వి బేకరీ కి చెందిన రాజేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతడిని వైద్యం కొరకు 108 లో మదనపల్లి జిల్లా ఆసుపత్రి కి తరలించారు.

# వాల్మీకిపురం సమీపంలోని టోల్ ప్లాజా వద్ద కారుకు ప్రమాదం



జనసముద్రం న్యూస్, మదనపల్లి, 24 మార్చి :-
ముందు వెళుతున్న డీజిల్ ట్యాంకర్ ను కారు ఢీ కొట్టి డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం వాల్మీకిపురం సమీపంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వాల్మీకి పురానికి చెందిన ఓ కారు డ్రైవర్ కలికిరి వైపు బయలుదేరాడు. కారు మార్గమధ్యంలోని కలికిరి సమీపంలో ఉన్న టోల్ ప్లాజా వద్దకు రాగానే ముందు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ను అదుపుతప్పి ఢీకొట్టాడు. ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్ వివరాలు తెలియాల్సి ఉంది.

# సీతానగరం వైద్యాధికారి, ఫార్మసిస్ట్‌కు 'విశిష్ట సేవా పురస్కారం'





తూర్పుగోదావరి/సీతానగరం/
మార్చి 24/జనసముద్రం న్యూస్ :
ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి గౌరవం దక్కింది. క్షయ వ్యాధి నిర్మూలనలో విశేష కృషి చేసినందుకు గాను సీతానగరం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ఏవీకే చైతన్య, ఫార్మసిస్ట్ ఎ. నగేష్‌లు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ మేఘా స్వరూప్, జిల్లా క్షయ నిర్మూలన అధికారిణి డాక్టర్ ఎన్. వసుంధర చేతుల మీదుగా ప్రభుత్వ 'విశిష్ట సేవా పురస్కార పత్రాలను' అందుకున్నారు.
క్షయ వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలు అందిస్తూ, వ్యాధి నిర్మూలనకు అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్ చైతన్య, నగేష్‌లను సీతానగరం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అభినందించారు.

# సీతానగరంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం

తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 24/ జనసముద్రం న్యూస్ :
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ ఎమ్. శైలజ రాణి ఆధ్వర్యంలో 'ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శైలజ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, తరచూ జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఉచితంగా కళ్లె పరీక్ష చేయించుకోవాలని సూచించారు. క్షయవ్యాధిని





సకాలంలో గుర్తించి మందులు వాడాలని, నిర్లక్ష్యం చేస్తే అది ప్రాణాంతకమవుతుందని ఆమె హెచ్చరించారు.
టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వై.యస్.రాయుడు, పీహెచ్ఎన్ డి. దైవకృప, సూపర్‌వైజర్ సుధాకర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


# ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లకు మండల స్థాయి శిక్షణ



తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 24/జనసముద్రం న్యూస్ :
స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈ వి ప్రకాష్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు మరియు ఎమ్ ఎల్ హెచ్ పి లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మంచినీటి నాణ్యతా పరీక్షలు నిర్వహించే విధానంపై అవగాహన కల్పించారు. రాబోయే వేసవి కాలంలో మండలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టులో గంగమ్మ వీధిలో రోడ్డు దురాక్రమణ





జనసముద్రం న్యూస్, మదనపల్లి, 24 మార్చి :-
అన్నమయ్య జిల్లా, మదనపల్లె లోని కోర్టులో గంగమ్మ గుడి వీధిలోని కొందరు ఇళ్ల యజమానులు దారిని దురాక్రమణ చేశారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లను మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా, మురుగు నీటి కాలువల పైనే నిర్మించారు. అంతే కాకుండా ఇళ్ల ముందు ఉన్న రోడ్లను సైతం ఆక్రమించి, ఎత్తు పల్లాలుగా సిమెంట్ తో స్లాబులు పరచడం తో వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నా యని తెలిపారు.
మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి ఇది పరాకాష్ట అని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.

# వొంటిమిట్టలో అవగాహన ర్యాలీ మహిళల భద్రత, రోడ్డు సేఫ్టీపై విద్యార్థుల సందేశం








ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 24:
వొంటిమిట్ట మండలంలోని దర్జిపల్లి క్రాస్ వద్ద సమాజంలో పెరుగుతున్న వివిధ సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఒక విశిష్ట ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మంగళవారం రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ హెగ్డే సమక్షంలో, వొంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు, సిద్ధవటం ఎస్సై, ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు , స్థానిక పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.
హ్యాపీ కిడ్స్ పాఠశాల సమన్వయంతో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని మారథాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మానవ హారం ఏర్పాటు చేసి, సమాజానికి ఉపయోగపడే పలు ముఖ్య అంశాలపై సందేశాలు ఇచ్చారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడం, రోడ్డు భద్రత నియమాలను పాటించడం, మాదక ద్రవ్యాలకు "నో" చెప్పడం, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవడం, సైబర్ క్రైమ్‌ల నుండి రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.
అంతేకాకుండా, రోడ్డు భద్రతపై విద్యార్థులు చిన్న నాటిక ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు.
ఈ నాటిక ద్వారా ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరం, నిర్లక్ష్యం వల్ల కలిగే ప్రమాదాలను స్పష్టంగా తెలియజేశారు.
ఈ ర్యాలీకి స్థానిక ప్రజలు మంచి స్పందన చూపగా, విద్యార్థుల చైతన్య కార్యక్రమాన్ని అధికారులు అభినందించారు.
ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో హ్యాపీ కిడ్స్ కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి హెడ్మాస్టర్ శ్రీరాములు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు

# ముగిసిన సామాజిక తనిఖీ గ్రామసభ నిధుల వినియోగంపై, అనుమానాలు.

జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్.మార్చితేది24
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రావణాపల్లి పంచాయితీ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ఎన్ఆర్ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీ గ్రామసభ తూతూ మంత్రంగా ముగిసింది. గ్రామంలో పనులు జరిగినప్పటికీ, సంబంధిత లబ్ధిదారులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కాకపోవడం గమనార్హం.సభలో డీఆర్పీ వివరాల ప్రకారం, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.57,75,823 వ్యయంతో పలు పనులు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఆరు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.34,36,898 ఖర్చు చేసినట్లు వెల్లడించారు. మొత్తం మీద రూ.92 లక్షలకు పైగా నిధులు వినియోగించినట్లు పేర్కొన్నారు.అయితే పంచాయతీరాజ్ పనులకు సంబంధించిన పూర్తి



స్థాయి రికార్డులు గ్రామసభలో అందుబాటులో లేకపోవడం వివాదాస్పదంగా మారింది. కేవలం మెజర్‌మెంట్ పుస్తకాలు మాత్రమే తీసుకురాగా, గ్రామసభ తీర్మానాలు, అంచనాలు, పరిపాలనా అనుమతులు, బిల్లులు, వౌచర్లు, ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు, పనుల ఫొటోలు వంటి కీలక పత్రాలు సమర్పించలేదని గ్రామస్థులు ఆక్షేపించారు.ఇంకా ఆశ్చర్యకరంగా, ఈ మెజర్‌మెంట్ పుస్తకాలను కూడా గ్రామసభ ప్రారంభానికి గంట ముందు మాత్రమే తీసుకువచ్చినట్లు సమాచారం. దీంతో రూ.34 లక్షలకు పైగా నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ పరిణామాల నేపథ్యంలో రావణాపల్లి పంచాయితీలో చేపట్టిన పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. నిధుల వినియోగంలో పారదర్శకత తీసుకురావాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.
అధికారులు ఈ అంశంపై ఎలా స్పందిస్తారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్న కూటమి ప్రభుత్వం.

## -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు .

మైలవరం ,(జి అశోక్)
మార్చి 24: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:
ఏపీ రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం బలమైన పునాదులు వేస్తోందని, దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.
మైలవరం మండలంలోని పొందుగల గ్రామంలో రూ.36 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.12 లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారిని ప్రారంభించారు. తొలుత గ్రామంలో శివాలయంలో స్వామివారిని, దేవతా మూర్తులను దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ అనకాపల్లిలో స్టీల్ ప్లాంట్ ద్వారా ఏపీకి రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయన్నారు.
రాష్ట్రాన్ని పునర్నిర్మాణం దిశగా దార్శనికులు సీఎం





చంద్రబాబు గారు కృషి చేస్తున్నారన్నారు.
ఒక్క మార్చి నెలలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని అమలు, 10 వేల పోస్టులతో భారీ జాబ్ క్యాలెండరు, ఏటా డీఎస్సీ ద్వారా 25 వేల టీచర్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. ఇమామ్లు, మౌజన్ల వేతనాలు రూ.45 కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసిందన్నారు.
సూపర్ సిక్స్ పథకాలు అయిన స్త్రీ శక్తి, తల్లికి వందనం, దీపం 2.0, అన్నదాత సుఖీభవ, పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలను కూడా కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు.
మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు పేదల సంక్షేమ పథకాల అమలుకు సుమారు రూ.ఇప్పటికి మొత్తం రూ.446.05 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశామన్నారు. పల్లెపండుగలో భాగంగా రూ.32.92కోట్లతో సీసీ రోడ్లు నిర్మించినట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమన్ బ్రహ్మశ్రీ గరికిపాటి వారి మాటలు అర్థం చేసుకోండి అర్థం ఉంది.

**- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యపై దృష్టి అవసరం.**
**- సూఫీ మత గురువులు సుఫీ అల్తాఫ్ బాబా, షా బుఖారి ఆస్థాన లంగర్ ఖానా నిర్వాహకులు, కొండపల్లి**

కొండపల్లి
మార్చి 24: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)
ప్రఖ్యాత ప్రవచనకర్త గరికిపాటి నరసింహారావు మాటల్లో ఉన్న లోతైన అర్థాన్ని సమాజం గమనించాలని సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా షా బుఖారి ఆస్థాన లంగర్ ఖానా నిర్వాహకులు పేర్కొన్నారు.
చదువు కున్నావా? చదువు కొన్నావా?" అనే ప్రశ్నలోనే ప్రస్తుత విద్యా వ్యవస్థలోని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు.
అనుభవజ్ఞులు చెప్పే మాటల్లో గాఢమైన భావాలు దాగి ఉంటాయని, వాటిని అర్థం చేసుకోవడం ప్రతి ఒక్కరికీ సాధ్యం కాదని తెలిపారు.
ప్రస్తుతం ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకంపై చూపుతున్న శ్రద్ధను, విద్యా నాణ్యతపై చూపడం



లేదని విమర్శించారు. పాఠశాలలను తనిఖీ చేసే ప్రజాప్రతినిధులు భోజనంపై మాత్రమే ప్రశ్నలు అడుగుతున్నారని, కానీ విద్యార్థుల చదువు స్థాయి, బోధన ప్రమాణాలపై దృష్టి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
విద్యార్థులు పాఠశాలకు మధ్యాహ్న భోజనం కోసం కాకుండా, మంచి విద్య కోసం వెళ్లాలి అని పేర్కొన్నారు.
ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివేలా చట్టాలు తీసుకురావడం, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికి ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పిస్తే విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు వస్తాయని సూచించారు.
ప్రైవేట్ పాఠశాలలకు తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్న దానికి ప్రధాన కారణం నాణ్యమైన విద్యనే గానీ, భోజనం కాదని తెలిపారు. పేదవారు కూడా అప్పులు చేసి తమ పిల్లలకు మంచి చదువుఅందించాలనిప్రయత్నిస్తున్నారనిగుర్తుచేశారు. పిల్లలకు పుష్టికాహారం అవసరం అయినప్పటికీ, అదే సమయంలో నాణ్యమైన విద్య మరింత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం "మంచి భోజనం"తో పాటు "మంచి చదువు"పై దృష్టి సారిస్తే దేశ భవిష్యత్తు మారుతుందని తెలిపారు.
ప్రతి పేదవాడు ఉన్నత స్థాయికి చేరి దేశానికి గర్వకారణంగా మారాలంటే విద్యా వ్యవస్థను బలోపేతంచేయాల్సినఅవసరంఉందని సూచించారు.

# మాచర్లలో సమీపం లోని సాగర్ కుడి కాల్వలో యువకుడు అదృశ్యం..

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మార్చి 24 ;
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని కండ్లకుంట గ్రామానికి చెందిన కర్ల ఆంజనేయులు (27) కనిపించకుండా పోయాడు.
బీటెక్ పూర్తి చేసిన ఆంజనేయులు, మాచర్లలోని శ్రీ చైతన్య స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాడు. నిన్నటి నుంచి"ఇదే నా చివరి మాట" అంటూ బంధువులతో సెల్ ఫోన్ లో మాట్లాడినట్లు సమాచారం.
మంగళవారం ఉదయం రైట్ కెనాల్ వద్ద తన సెల్ ఫోన్, కర్చీఫ్ వదిలి అదృశ్యమయ్యాడు.
ఆర్థిక ఇబ్బందుల కారణంగా కాల్వలో దూకి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.
పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## మిట్టగుడిపాడు అడ్డరోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి.







**జనసముద్రంన్యూస్, రెంటచింతల, మార్చి 24 :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలోని మిట్టగుడిపాడు అడ్డరోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. గురజాల నుండి మాచర్ల వైపు వెళు_న్న కారు, ఎర్రబాలెం నుండి హైవే పైకి స్కూటీపై వస్తున్న మహిళను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జెట్టిపాలెం గ్రామానికి చెందిన పల్లెర్ల జ్యోతి తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది.
ఢీకొన్న ప్రభావంతో స్కూటీ సుమారు 100 మీటర్ల దూరం ఎగిరి పడినట్లు సమాచారం.
సంఘటన విషయం తెలుసుకున్న గురజాల డీఎస్పీ వెంకటరమణ, రెంటచింతల ఎస్సై నాగార్జున ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బ్యాంకు పనుల నిమిత్తం వచ్చిన జ్యోతి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురైనట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నేరస్థులకు శిక్షే లక్ష్యం.. బాధితులకు న్యాయమే ధ్యేయం

- సాక్షులను సకాలంలో హాజరుపరచాలి.. వారెంట్ల అమలులో జాప్యం వద్దు.
- నిందితుడికి శిక్ష పడినప్పుడే బాధితుడికి నిజమైన న్యాయం.
- కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ అప్లికేషన్‌పై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ.
- కోర్టు కానిస్టేబుళ్లు, మానిటరింగ్ సిబ్బందితో ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి కీలక సమీక్ష.






**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మార్చి 24:**
బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చడంలో కోర్టు కానిస్టేబుళ్లు వారధిలా పనిచేయాలని, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా చూడటమే ప్రథమ కర్తవ్యమని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్పష్టం చేశారు. మంగళవారం మదనపల్లిలోని జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో డీసీఆర్బీ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ సిబ్బందితో ఎస్పీ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే కోర్టు కానిస్టేబుళ్లు ప్రతి కేసుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.
ముఖ్యంగా హత్యలు, మహిళలు మరియు చిన్న పిల్లలపై జరిగే అఘాయిత్యాలు (పోక్సో), మత్తు పదార్థాల రవాణా (ఎన్.డి.పి.ఎస్) వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు కోర్టు ద్వారా కఠిన శిక్షలు పడేలా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు.
"నిందితుడికి శిక్ష పడినప్పుడే బాధితుడికి నిజమైన న్యాయం జరిగినట్లు" అని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.
కోర్టు విచారణ సమయంలో సాక్షులు భయం లేకుండా వాంగ్మూలం ఇచ్చేలా వారికి రక్షణ కల్పించి, విచారణ సమయానికి వారిని తప్పనిసరిగా కోర్టులో హాజరుపరచాలని ఎస్పీ ఆదేశించారు. న్యాయస్థానాలు జారీ చేసే సమన్లు, బెయిలబుల్ మరియు నాన్-బెయిలబుల్ వారెంట్లు అమలు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న వారెంట్లను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, ఆ సమాచారాన్ని ఎప్పటికప్పుడుఉన్నతాధికారులకు నివేదించాలన్నారు.
దేశంలో నూతనంగా అమల్లోకి వచ్చిన
బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాల పట్ల ప్రతి కానిస్టేబుల్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కొత్త నిబంధనల ప్రకారం కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని సూచించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన అనంతరం సంబంధిత కేసులలో సీసీ నంబర్లను తీసుకునేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని, కేసు వివరాలను విధిగా సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ అప్లికేషన్ వినియోగంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.
కోర్టు కానిస్టేబుళ్లు తమ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో నిరంతరం వృత్తిపరమైన సత్సంబంధాలు కొనసాగిస్తూ, కేసుల పురోగతిని పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. విధుల పట్ల నిబద్ధతతో పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.
ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ ఏ. ఆదినారాయణ రెడ్డి, సీఎంఎస్ ఇన్‌స్పెక్టర్ కె. దస్తగిరి, పలువురు ఎస్ఐ లు, కోర్టు లైజనింగ్ అధికారులు మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## పబ్లిసిటీ కోసం ప్లాంట్లు- గ్రామస్తులకు నీటి పాట్లు

- యాజమాన్యం మినహా గ్రామస్తులు లేకుండా ప్రారంభిస్తున్న వాటర్ ప్లాంట్
- కంపెనీ వల్ల భూగర్భ జలాలు అంతరించిపోతున్నాయి అంటున్న గ్రామస్తులు





**గోకవరం జనసముద్రం న్యూస్ మార్చి 24.**
ఒకపక్క తమ గ్రామంలో భూగర్భ జలాల అడుగంటటానికి గ్రామంలో నెలకొన్న అస్సాగో ఫ్యాక్టరీ కారణమంటూ స్థానిక రైతులు ఫిర్యాదులు చేస్తుంటే, మరోపక్క మేము ప్లాంట్లు సమకూర్చి, భక్తుల దాహార్తిని తీర్చేస్తున్నామని అస్సాగో యాజమాన్యం పబ్లిసిటీ చేసుకుంటుంది. కంపెనీ వల్ల స్థానిక రైతుల బావులలో భూగర్భ జలాల అడుగంటుతున్నాయంటూ స్థానిక రైతు సత్యం సూర్యప్రకాష రావు సోమవారం ఫిర్యాదు ఇవ్వగానే, మంగళవారం ఉదయాన్నే అసాగో యాజమాన్యం మినరల్ వాటర్ ప్లాంట్ పట్టుకొని గ్రామంలోకి జేరిపోయింది. గ్రామంలోని ఆలయంలో దీనిని ఏర్పాటు చేస్తున్నామని, గ్రామస్తులంతా రావాలంటూ ఆలయ నిర్వాహకుల ద్వారా కబుర్లు పంపింది. గ్రామస్తుల మాత్రం పిలుపును తిరస్కరించారు. తమ గ్రామంలో సాగు, తాగునీటి ఎద్దటికి కారణమని భావిస్తున్న యాజమాన్యం చేపడుతున్న ఈ కంటి తుడుపు కార్యక్రమానికి దూరంగా ఉన్నామని స్థానికులు చెబుతున్నారు.
అదేవిధంగా అధికారులు స్పందించి, స్థానిక రైతుల నీటి కష్టాలను పరిష్కరించాలంటూ గ్రామస్థులు కోరుతున్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాల హామీని ప్రభుత్వం నెరవేర్చాలి : సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు



**జనసముద్రంన్యూస్, నరసరావుపేట, మార్చి 24:**
ప్రభుత్వం ఎన్నికలకు ముందు పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరుతూ మంగళవారం నర్సరావుపేట పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరంసత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ..
కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు పట్టణంలో పేదలకు 0.02 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 0.03సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కానీ ఆ హామీని ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు. ఇంటి నిర్మాణానికి రు.5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా టిడ్కో ఇళ్ళు లబ్దిదారులకు స్వాధీనం చేయాలని అన్నారు. బాడుగకు ఇంట్లో ఉండే పేదవారికి ఇంటి అద్దె చెల్లించాలని అన్నారు. జి.ఓ.ఎం.ఎస్ నెం.23 సడలించాలని అన్నారు. భూ మాఫియాను అరికట్టాలని అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని, ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని, సిపిఐ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం తహశీల్దార్ వేణుకు వినతి పత్రం అందజేశారు.తొలుత పట్టణంలో సిపిఐ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, ఎఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి కోయా శ్రీను, మహిళా సమైక్య కార్యదర్శి ఎస్.దేవి, సిపిఐ నాయకులు కాళికా, చాందినీ,స్వాతి,అరుణ్,నాగేశ్వరరావు,పిడెంహుస్సేన్, చిట్యాల శ్రీనివాసరెడ్డి,అబ్రహం, జమ్ములమూడి వెంకటేశ్వర్లు, ముప్పూరి మధుసూదనరావు, ఏసోబు, రాధాకృష్ణ, అంజయ్య, కుమారి , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వంగలపూడి విద్యార్థులకు ఉచిత స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేసిన యువ నాయకుడు పెందుర్తి



**తూర్పుగోదావరి /సీతానగరం/ మార్చి 24/ జనసముద్రం న్యూస్ :**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే లక్ష్యంతో రాజానగరం నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ ఉదారత చాటుకున్నారు. మంగళవారం సీతానగరం మండలం వంగలపూడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'పెందుర్తి సేవాసమితి' ఆధ్వర్యంలో ఆయన ఉచితంగా స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా అభిరామ్ మాట్లాడుతూ సేవా దృక్పథంతో విద్యార్థులకు అండగా నిలవడమే తమ సమితి ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.
ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని ఆకాంక్షించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న పెందుర్తి అభిరామ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యా భర్తలకు తీవ్ర గాయాలు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 24 మార్చి :-**
ములకలచెరువు మండలంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యా భర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పీటీఎం మండలం, కొత్తపల్లికి చెందిన దంపతులు రవణప్ప, కృష్ణవేణి తన కుమారుడిని వెంట తీసుకొని సొంత పనిమీద మొలకలచెరువుకు బయలు దేరారు. స్కూటర్ మార్గ మధ్యం లోని మిడసానివారిపల్లి వద్దకు రాగానే, ఎదురుగా వస్తున్న వాహణానికి సైడు ఇవ్వబోయి బైకు అదుపు తప్పి పడి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

## కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి నిప్పు అంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 24 మార్చి :-**
కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి నిప్పు అంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన సోమవారం అర్ధ రాత్రి ములకలచెరువులో జరిగింది. బాధితుడి కుటుంబీకులు, ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక హైస్కూల్ వీధిలో ఉంటున్న బావజాన్(36) భార్యతో గొడవపడి తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఇంట్లో ఉన్న పెట్రోల్ మీద పోసుకొని నిప్పు అంటించు కున్నాడు. కుటుంబీకులు గమనించి మంటలు ఆర్పి, వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## క్షయ వ్యాధిగ్రస్తులను ఆదరించి ఆదుకుందాం




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 24**
క్షయ వ్యాధిగ్రస్తులను ఆదరించి ఆదుకోవాలని లక్కిరెడ్డిపల్లి.కమ్యూనిటీ ఆసుపత్రి సూపర్డెంట్ విష్ణు వరప్రసాద్ పేర్కొన్నారు.
ప్రపంచక్షయవ్యాధి దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం స్థానిక జడ్పీ బాలుర బాలికల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్డెంట్ విష్ణు వరప్రసాద్ మాట్లాడుతూ క్షయ వ్యాధి వచ్చిన వారు వెంటనే లక్షణాలు జ్వరం రావడం శరీరం బరువు తగ్గడం దగ్గు తుమ్ములు రావడం ఈ లక్షణాలు ఉన్నవారు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు పరీక్షలు చేయించుకున్న వారికి ప్రభుత్వ ఉచితంగా మందులతో పాటు నెలకు 1000 చొప్పున పౌష్టికాహారం కోసం ఇస్తుందన్నారు క్షయ వ్యాధిగ్రస్తులు ఫస్ట్ గల్ల పరీక్ష చేయించుకొని వ్యాధి నిర్ధారణమైన వెంటనే మందులు ఉచితంగా పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో ఎం జి ఓ చక్కెర నాయక్ డాక్టర్లు సుమలత మనోజ్ కుమార్ మనోజ్ కుమార్ నజియా టీవీ సూపర్వైజర్ హరి ఆసుపత్రి సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతపురం గంగమ్మ తల్లి హుండీ ఆదాయం రూ. 11,45,267 రూపాయలు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 24**
శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానం నుండి ఆదాయం 11,45 ,267 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కె శ్రీనివాసులు తెలిపారు. దేవాలయ ధర్మాదాయ శాఖ ఏసీ విశ్వనాథ్ పర్యవేక్షణలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు చేశారు సందర్భంగా ఫిబ్రవరి 17. 18 తేదీలలో జరిగిన గంగమ్మ జాతర అనంతరం నాలుగు ఆదివారాలు సంబంధించిన హుండీ ఆదాయం 11,45 ,267 రూపాయలు నాలుగు ఆదివారాలకు సంబంధించి ఈ ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు డబ్బుతోపాటు ఏడు గ్రామంలో 7 గ్రాములు బంగారం 94 గ్రాములు వెండి వచ్చినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది బలరాం నాయక్ అర్చకులు ఆదిమూలం రామచంద్ర, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ సమావేశం లో పాల్గొన్న అంకెం ఇందిరా ప్రియదర్శిని.







**జి కొండూరు,మార్చి 24: జన సముద్రం న్యూస్ ప్రతినిధి, (జి అశోక్)**
విజయవాడ లోని ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో నేడు వేగుళ్ల లీలా కృష్ణ చైర్మన్ కు ఆధ్యక్షతన జరిగిన (ఏపీఎస్ఐ డి సి ) బోర్డ్ సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు , ప్రభుత్వ అధికారులు, డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని సహచర డైరెక్టర్ల తో కలిసి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో చిన్ననందిగామ గ్రామ పరిధిలో 1000 ఎకరాల ఆయకట్టు కు కావలసిన నూతన పంప్ హౌస్ గురించి అంకెం ఇందిరా ప్రియదర్శిని ,చైర్మన్ కు మేనేజింగ్ డైరెక్టర్ వివరించి వినతి పత్రం అందజేయటం జరిగింది ఈ కార్యక్రమం చెరువు ప్రసిడెంట్, సెక్రటరీ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

# గోడకొండ్లలో పోటీగా తైబజార్ వేలం రూ.1.56 లక్షలకు కాంట్రాక్ట్ దక్కించుకున్న నాగరాజు





చింతపల్లి, మార్చి 24: జనసముద్రం న్యూస్ ప్రతినిధి.

చింతపల్లి మండలంలోని గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామపంచాయతీ పరిధిలో తైబజార్ కాంట్రాక్ట్ వేలం మంగళవారం గ్రామపంచాయతీకార్యాలయంలో ఉత్సాహభరితంగా నిర్వహించారు.

గ్రామ ఆదాయ వనరుల్లో ముఖ్యమైన ఈ కాంట్రాక్ట్ కోసం స్థానిక వ్యాపారులు హోరాహోరీగా పోటీ పడ్డారు.ఈ వేలం ప్రక్రియలో తమ్మడగొని నాగరాజు రూ. 1,56,000లకు కాంట్రాక్ట్‌ను దక్కించుకుని విజేతగా నిలిచారు. గ్రామపంచాయతీ అధికారులు వేలాన్ని పారదర్శకంగా నిర్వహించగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా సాఫీగా పూర్తయింది.

**ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ,**

తైబజార్ కాంట్రాక్ట్ ద్వారా గ్రామపంచాయతీకి గణనీయమైన ఆదాయం సమకూరుతుందని తెలిపారు.

ఈ నిధులు గ్రామాభివృద్ధికి, ముఖ్యంగా మౌలిక వసతుల మెరుగుదలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఈ వేలం కార్యక్రమానికి ఎంపీవో హిందూజ, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీమోహన్, గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య, ఉపసర్పంచ్ ఖలీల్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ శృంగేరి భారతీ తీర్థ మహాస్వామి వారి పుణ్య తిథి లో పాల్గొన్న సామవేదం పండితులు.

జనసముద్రం న్యూస్ మార్చి 24
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

శ్రీశ్రీశ్రీ శృంగేరి భారతీ తీర్థ మహాస్వామి వారి 76వ (వర్ధంతి) పుణ్య తిథి సందర్భంగా భద్రాచల శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి శేష పట్టు వస్త్రాలు ,డ్రై ఫ్రూట్స్, మూలవరుల పట్టు శాలువా శేష పవిత్రాలు మహా ప్రసాదం భారతి తీర్థ మహాస్వామి వారికి భద్రాచలదేవస్థానం పక్షాన భద్రాచల దేవస్థానం ఆస్థాన సామవేద పండితులు ద్వివేదుల సత్యసాయి సన్యాసి శర్మ ఘ నా పాఠి వారిచే సమర్పించడం అయినది.. అనంతరం స్వామివారి శుభాశీస్సులు పొందారు




# శ్రీ రామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు :. ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,
జననాడి న్యూస్, మార్చి 24:

ఈ నెల 27,28 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు, కళ్యాణ మంటపం, సెక్టార్లు, లడ్డూ, తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక QR కోడ్ ను, ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు.

https://ramanavami.4sightai.com/

ఆన్లైన్ లింకు ద్వారా రామనవమి, పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా సుమారుగా 2000 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు. అదే విధంగా ఆ రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 26న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటన వివరాలు



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మార్చి 24;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈనెల 26న అనగా గురువారం ఉదయం 9 గంటలకు దుర్గి మండలం లోని తేరాల గ్రామంలో దుర్గి మార్కెట్ యార్డు సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్య శిబిరంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10.30 నిమిషాలకు మాచర్ల నియోజకవర్గంలో మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

# పల్నాడు జిల్లా వ్యాపారులారా తస్మాత్ జాగ్రత్త.. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాడితే జైలుకే.. డిఎస్ఓ ప్రసాద్

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మార్చి 24;

జిల్లా లోని వ్యాపారస్తులు తమ వ్యాపార అవసరాల కోసం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్ఓ ప్రసాద్ హెచ్చరించారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో కమర్షియల్ సిలిండర్లకు బదులుగా డొమెస్టిక్ సిలిండర్లు వాడటం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై భారీ జరిమానాలు విధించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



# కోటప్పకొండ పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన ధార్మిక ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



జనసముద్రంన్యూస్, నరసరావుపేట, మార్చి 24;

ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన ధార్మిక ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దాసరి శ్రీనివాసరావు కి, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఘన స్వాగతం పలికారు. కోటప్పకొండ చేరుకున్న చైర్మన్ కిఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు కలిసి శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలు అందించి, స్వామి వారి శేషవస్త్రం మరియు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా క్షేత్ర పరిధిలో భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి పనులు మరియు భవిష్యత్తులో చేపట్టబోయే ధార్మిక కార్యక్రమాలపై చైర్మన్ తో ఎమ్మెల్యే చర్చించారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా ధార్మిక ట్రస్ట్ బోర్డ్ ద్వారా దాసరి శ్రీనివాసరావు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, పార్టీ ముఖ్య నేతలు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ గ్యాస్ వినియోగంపై ఆకస్మిక దాడులు 40 సిలిండర్లు సీజ్



చింతపల్లి, మార్చి 24 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండలంలోని మాల్ పట్టణంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్ల వినియోగంపై అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, చికెన్ సెంటర్లు, బేకరీల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ తనిఖీలలో గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు మొత్తం 40 గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన యజమానులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.అక్రమ గ్యాస్ వినియోగంపై భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram